

16 లో..

## అభివృద్ధి చేస్తున్నా.. ఆదరించండి...

విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలకు రూ 11 కోట్లు


న్యాయస్థానాల భవన నిర్మాణం కోసం 2.35 ఎకరాలు

అన్ని గ్రామీణ ప్రాంతాలకు త్వరలో మెరుగైన రహదారుల నిర్మాణం

రెండు నెలల్లో రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీకి చర్యలు

మంత్రి ఉత్తమ కుమార్‌రెడ్డి


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 02, జనవరి 2025 — 16 పేజీలు


# ప్రణాళికాబద్ధంగా.. లక్ష్యసాధనకు కృషి



2 లో..

### ఆనందోత్సాలతో నూతన సంవత్సర వేడుకలు

- వీధుల్లో అలరించిన రంగురంగుల ముగ్గులు
- 2024కు గుడ్ బై చెప్పి 2025కు స్వాగతం పలికిన ప్రజలు
- నూతన సంవత్సరంలో మంచి జరగాలని ఆలయాల్లో పూజలు
- భారీగా కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ
- వేడుకల్లో పాల్గొన్న మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి

**ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)**

కాలం ఎవరికోసం ఆగదు. ఆంగ్ల సంవత్సరం జనవరి ఒకటితో ప్రారంభమై 365 రోజులు చక్రంలా తిరుగుతూ డిసెంబర్ 31న ముగుస్తుంది. కాలం ఎంతో విలువైనది. సమయాన్ని వృధా చేస్తే తిరిగి పొందలేం. అనుకున్న సమయంలో అనుకున్న విధంగా స్పందించి ఉపయోగించుకుంటేనే ప్రతి ఒక్కరు జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారు. కాలం చేజారిన తర్వాత అనుకున్న లక్ష్యాన్ని చేరుకోలేక గడిచిన కాలాన్ని గుర్తు చేసుకుంటూ మధన పడితే ప్రయోజనం ఉండదు. అందుకే టైం ఇస్ గోల్డ్ అన్నారు. ఉన్న సమయాన్ని ప్రణాళిక బద్ధంగా ఉపయోగించుకుంటే అనుకున్న గోల్స్ చేరుకోవచ్చు. సమయాన్ని ఉపయోగించుకున్న వారు ఎంతోమంది మంచి స్థాయిలో ఉన్న సంగతి తెలిసిందే. గడియారంలో ముల్లుల మాదిరిగా,

# ఇందిరమ్మ సర్వేకు ఇంటి పన్నుల.. లింకు

- బకాయిలు చెల్లిస్తేనే ఫోటోలు దించుతాం
- జబర్దస్తీగా బిల్లుల వసూళ్ళు
- ఉసూరుమంటున్న బాధిత ప్రజానీకం

**భువనగిరి, ప్రభాతవార్త**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఇందిరమ్మ ఇంటింటి సర్వేకు బకాయి బిల్లుల ఇంటిపన్నుల లింక్ పెడుతున్నారు. ప్రభుత్వం ఒకవైపు గుడిసెలేని గ్రామాలుగా తీర్చిదిద్దడంతో పాటు నిలువ నీడ లేని నిరుపేదలను హక్కున చేర్చుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల స్కీమ్‌ల అమలులో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు పెద్దపీట వేస్తుంది. ఆశయం ఎంతో మంచిదైనప్పటికి బకాయి ఇంటి నల్లపనుల రాబట్టుకోవడానికి ఇందిరమ్మ సర్వేను అడ్డం పెట్టుకుని క్షేత్రస్థాయిలోని అధికారులు జబర్దస్తీగా ముక్కుపిండి బకాయిలను వసూలు చేస్తుండడంతో బాధిత ప్రజానీకం ఉసూరుమంటున్నారు.

2 లో..





2 లో..

యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయతీల పరిధిలో సుమారుగా 1,93,782 మంది ప్రజాపాలనలో భాగంగా ఇండ్ల నిర్మాణాల కోసం ధరఖాస్తులు చేసుకున్నారు. వీటిపై ఇంటింటి సర్వే నిర్వహించాలని ఇటీవల జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా గ్రామాల్లో సర్వే చేపడుతున్నప్పటికి కొంతమంది అధికారులు క్షేత్రస్థాయిలో భిన్నమైన వాదనను తెరపైకి తీసుకువస్తున్నారు. గ్రామాల్లో పేరుకుపోయిన నల్లా, ఇంటి బకాయిలను వసూలు చేసుకోవడానికి ఇవే చక్కటి అవకాశమని భావించిన గ్రామపంచాయతీలో పనిచేసే అధికారులు గ్రామపంచాయతీ సిబ్బందిచే బకాయి బిల్లులు చెల్లిస్తేనే ఇందిరమ్మ సర్వే చేయడంతో పాటు ఇండ్లు మంజూరు చేసేలా ఫోటోలు దించుతామని గ్రామపంచాయతీ సిబ్బందిని పురమాయిస్తుండడంతో చేతిలో చిల్లిగవ్వలేని నిరుపేదలు

# సాగర్ ఎడమ కాలువలో పడి ఇద్దరు యువకులు గల్లంతు

### గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు





**మిర్యాలగూడ, జనవరి 01, ప్రభాతవార్త**

నాగార్జునసాగర్ ఎడమ కాలువలో సరదాగా స్నానం చేసేందుకు వెళ్లిన ఎనిమిది మంది మిత్రబృందంలో ఇరువురు సబ్ ఇంజనీర్లు గల్లంత కావడంతో... సరదా కాస్తా విషాదంగా మారింది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కార్తీక్ మిశ్రా (24), విజయ్ గోస్వామి (25)లు దామరచర్ల మండలంలోని యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టులో సబ్ ఇంజనీర్లుగా పని చేస్తుస్తూ మిర్యాలగూడ పట్టణంలోని రవీందర్ నగర్‌లో

# ఉపాధ్యాయులను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ

16 లో..

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

జిల్లా విద్యాశాఖ అధికారి సత్య నారాయణ



## ఇందిరమ్మ సర్వేకు ఇంటి పన్నుల లింకు

**(మొదటి పేజీ తరువాయి..)**

గొల్లుమంటున్నారు. ఈ పరిస్థితి ప్రధానంగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని గుండాల, మోత్కూరు, ఆత్మకూరు(ఎం), వలిగొండ, రామన్నపేట, బొమ్మలరామారం, తుర్కపల్లి, యాదగిరిగుట్ట, ఆలేరు, రాజాపేట, భూధాన్‌పోచంపల్లి, చౌటుప్పల్ మండలాల్లో ప్రధానంగా వినిపిస్తుంది. వాస్తవంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసే సంక్షేమ ఫలాలు పేదల దరికి చేరేటప్పుడే బకాయిలను లింక్ పెడుతుండడంతో పల్లె ప్రజానీకం పెదవి విరుస్తున్నారు. ఇప్పటికే చేతిలో చిల్లిగవ్వలేని నిరుపేదలు ఇండ్లు మంజూరు అవుతుందని గంపెడాశలతో పొట్టకూటి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళి జీవన పోరాటం సాగిస్తున్న లబ్ధిదారులు ఇందిరమ్మ పథకంలో పక్కా ఇండ్లు నిర్మించుకోవాలని గంపెడాశలతో గ్రామాలకు చేరుకుని సర్వే చేయించుకోవడానికి ఆసక్తి కనపరుస్తున్నా బకాయి ఇంటి, నల్లా బకాయిలు లింకు పెడుతుండడంతో తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో దిక్కుతోచని సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికే ధరఖాస్తులు ఒకచోట, జాబితాలు మరొక చోట ఉండడంతో కన్నీళ్ళ పర్యంతం నడుమ కొట్టుమిట్టాడుతున్న లబ్ధిదారులకు చేయూత అందించాల్సిన అధికారులే ఇందిరమ్మ సర్వేలో ఇంటి పన్నుల బకాయిలు లింక్ పెడుతున్నా నోరు మెదపకపోతున్న తీరుపట్ల పల్లె ప్రజానీకం దుమ్మెత్తిపోస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇందిరమ్మ ఇంటింటి సర్వేకు బకాయి బిల్లులను ముడి పెట్టకుండా ఇందిరమ్మ పథకంలో ఇండ్లు మంజూరు చేయాలని ప్రజాపాలనలో ధరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలు ఇతర గ్రామాల్లో చోటుచేసుకునే అంశాలను సరిచేసి గూడులేని లబ్ధిదారులకు ఏ మేరకు చేయూత అందిస్తారో వేచిచూడాల్సిందే.

## ప్రణాళికాబద్ధంగా.. లక్ష్య సాధనకు కృషి

**(మొదటి పేజీ తరువాయి..)**

రంగులరాట్నం మాదిరిగా కాలం గిరగిరా తిరుగుతుంది. తిరుగుతున్న కాలాన్ని చూస్తూ వృధా చేయకుండా సద్వినియోగం చేసుకుంటే అనుకున్న అంశాలను సాధించి మానవ జీవితానికి సార్థకత చేసుకునే అవకాశం కలుగుతుంది. ఈ క్రమంలోనే 2025 నూతన సంవత్సర వేడుకలను ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అత్యంత ఘనంగా ఆనంద ఉత్సవాలతో జరుపుకున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాలలో గ్రామ గ్రామాన నూతన సంవత్సర వేడుకలు అంబరాన్ని అంటాయి. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రజలు 2024 కు గుడ్ బై చెబుతూ 2025 కు స్వాగతం పలికారు. అర్ధరాత్రి నుండే వాట్సాప్ మెసేజ్ లు పంపుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. భారీగా కేకు లను కట్ చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వేకువ జామున తలంటు స్నానాలను ఆచరించి ఆలయాలను సందర్శించారు. ప్రత్యేక పూజలు చేపట్టారు. నూతన ఆంగ్ల సంవత్సరంలో అంతా మంచి జరగాలని అనుకున్న పనులు నెరవేరాలని భగవంతుని ప్రార్థించారు. ప్రధాన దేవాలయాలన్నీ ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఇది ఇలా ఉండగా గ్రామ వీధులన్నీ రంగుల ముగ్గులతో అలరించాయి. మహిళలు వేకువజామున రంగురంగుల ముగ్గులను గృహాల ముందు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వేశారు. చూసేవారిని ఆకట్టుకున్నాయి. రాష్ట్ర మంత్రులు నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి సూర్యాపేట, నల్లగొండ జిల్లాలో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వము ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని కొత్త సంవత్సరంలో ప్రవేశపెట్టిన పథకాలను సమర్థవంతంగా అమలు చేసి రాష్ట్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. రాష్ట్రం, ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నారు. అదేవిధంగా కోదాడ ఎమ్మెల్యే ఎన్ పద్మావతి రెడ్డి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు , రాష్ట్ర పర్యాటకశాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పలువురు ఎమ్మెల్యేలు, మున్సిపాలిటీ చైర్మన్లు, ప్రతినిధులు నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని కేకులు కట్ చేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కాగా మానవులు ఆశాజీవులు. ఎన్నో కోరికలు ఉంటాయి. అనుకున్న కోరికలు కాలానుగుణంగా జరగవు. ప్రణాళిక ప్రకారం మనసుపెట్టి ఏకాగ్రతతో చేస్తే అనుకున్న కోరికలు నెరవేర్చుకోవచ్చు. అందుకే గడచిన కాలంలో నష్టపోయిన వారు జరుగుతున్న కాలంలోనైనా ఏకాగ్రతతో సమయాన్ని తమకు అనుకూలంగా మలుచుకుని ముందుకు సాగితే అనుకున్న లక్ష్యం సాధించవచ్చు. ముఖ్యంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో యువత తమ గోల్స్ ను చేరుకునేందుకు సమయాన్ని సక్రమంగా ఉపయోగించుకుంటామని వృధా చేయకుండా ముందుకు సాగుతామంటున్నారు. నేటి యువతలో పట్టుదల, అంకితభావం ఉన్నప్పటికీ సమయానుకూలంగా స్పందించకపోవడంతో అందివొచ్చిన



అవకాశాలను చేజార్చుకుంటున్నారు. అనుకున్న రంగంలో రాణించే తెలివితేటలు, అనుకూలమైన పరిస్థితులు ఉన్నప్పటికీ తప్పుడు మార్గాలను అవలంబిస్తూ జీవితాలను దెబ్బ తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే లక్ష్యసాధన వెనక పట్టుపడుతుంది. ఏకాగ్రతతో కాలాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంటూ ముందుకెళ్తే యువత లక్ష్యానికి తిరుగుండదు వారిపై తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలు నెరవేరుతాయి. అందుకే కాలాన్ని వృధా చేయకుండా గోల్ సాధించడమే ధ్యేయంగా ముందుకెళ్తామని యువత పేర్కొంటున్నారు. ఇది ఇలా ఉండగా నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పోలీస్ శాఖ గట్టి బందోబస్తు ఏర్పాటు చేసింది. గుంపులుగా రహదారులపై తిరగనివ్వలేదు. పెట్రోలింగ్ నిర్వహించారు. డీజే లకు అనుమతి ఇవ్వలేదు. డిసెంబర్ 31 అర్ధరాత్రి 12:30 గంటల వరకు మాత్రమే జరుపుకునేలా గట్టి నిగా పెట్టారు. ఆ తర్వాత ఎవరిని రహదారులపై తిరగనివ్వకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. మద్యం దుకాణాలను కూడా నిర్ణయించిన సమయంలోపే మూసి వేయించారు. ఖాళీ స్థలాల్లో, రహదారుల పక్కన మద్యం సేవించే వారి విషయంలో కఠినంగా వ్యవహరించారు. ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టారు. పట్టణాలలోని ప్రధాన వీధులలో భద్రతా సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతో నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకున్నారు.సమాజ అభివృద్ధికి దోహదపడేలా వేడుకలు ఉండాలి. ఉత్తంనూతన సంవత్సర వేడుకలు సమాజాభివృద్ధికి దోహదపడేలా ఉండాలని, హంగులు ఆర్భాటాలు లేకుండా వేడుకలు జరుపుకోవడం సంతోషదాయకమని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమా ద ఉత్తం కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం హుజూర్నగర్ నియోజకవర్గంలో నూతన సంవత్సర వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. హుజూర్నగర్ జైలును సందర్శించారు. అండర్ శిక్షణ ఖైదీలతో కలిసి సహపంక్తి అల్పాహారం తీసుకున్నారు. అండర్ శిక్షణ ఖైదీలలో మానసిక పరివర్తన అవసరమన్నారు. తమకు టీవీ కావాలని కోరగా వెంటనే మంత్రి జైలుకు టీవీ ఇస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కోదాడలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పోటీ పరీక్షలకు కావలసిన పుస్తకాలు మంచినీటి సౌకర్యం తదితర సమస్యలను పరిష్కరిస్తానన్నారు. నూతన సంవత్సరం రోజున విద్యార్థులతో కలిసి వేడుకలు జరుపుకోవడం మర్చిపోలేని రోజు అని అన్నారు. హుజూర్నగర్ లో అండర్ శిక్షణ ఖైదీలతో కలిసి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.

## సాగర్ ఎడమ కాలువలో పడి ఇద్దరు యువకులు గల్లంతు

**(మొదటి పేజీ తరువాయి..)**





నివాసం ఉంటున్నారు. నూతన సంవత్సరం మొదటి రోజు కావడంతో బుధవారం మరి ఆరుగురు మిత్రులతో కలిసి ఐలాపురం గ్రామ సమీపంలో నాగార్జున సాగర్ ఎడమ కాలువలో సరదాగా స్నానమాచరించేందుకు వెళ్లారు. కాలువ వరద ఉధృతి భారీగా కొనసాగుతుండడంతో తెలియని సదరు యువకులు స్నానమాచరిస్తూ కాలుజారి విజయ్ నీటి ప్రవాహంలో పడిపోగా అతని రక్షించేందుకు ప్రయత్నించి కార్తీక్ కూడా నీటిలో మునిగిపోయాడు. ఇరువురికి ఈత రాకపోవడంతో మిత్రులు చూస్తుండగానే ఇద్దరు గల్లంతయ్యారని తెలిపారు. సమాచారం అందుకున్న రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై 2 వెంకటేశ్వర్లు సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.



## అభివృద్ధి చేస్తున్నా.. ఆదరించండి...

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 1, ప్రభాతవార్త:** హుజూర్ నగర్ నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని రాబోయే స్థానిక ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించి ఆదరించాలని భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. నూతన సంవత్సరం ను పురస్కరించు కొని బుధవారం హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని న్యాయస్థానాలు,సబ్ జైల్ ను సందర్శించి న్యాయవాదులు ఖైదీలతో ఆయన ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంలో ఇప్పటివరకు వందల కోట్ల రూపాయలతో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ ముందుకు వెళుతున్నానని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిలో రైతు సంక్షేమం కోసం కోట్లాది రూపాయలతో లిఫ్టులను ఏర్పాటు చేయడంతో పాటు, సాగర్ ఎడమ కాలువ ఆధునీకీకరణ పనులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు నిరంధిస్తున్నట్లు తెలిపారు. హుజూర్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలో చదువుతున్న పేద ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ విద్యార్థుల సంక్షేమంలో భాగంగా మౌలిక వసతులు, తరగతి గదుల నిర్మాణం కోసం రూ 11 కోట్లతో అభివృద్ధి చేయబోతున్నానని తెలిపారు. విద్యార్థులకు సాంకేతిక విద్య అందించేందుకు ప్రత్యేకంగా ఐటిఐ, అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ లను ఏర్పాటుచేసి సాంకేతిక శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు మెరుగు పరచను న్నట్లు తెలిపారు నియోజక వర్గంలోని ప్రతి గ్రామీణ ప్రాంతాని కి వెళ్లే అన్ని రహదారులను బీటీ రోడ్లుగా మార్చేందుకు 100 కోట్లకు పైగా కేటాయించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణలో 66. 7 లక్షల ఎకరాల్లో రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి తెచ్చామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ అభివృద్ధి వల్ల పంటలు మంచిగా పండి ఒక్కో రైతుకు ఎకరాకి 40 వేలకు పైగా ఆదాయం వస్తుందన్నారు. ధాన్యానికి మద్దతు ధరతో పాటు సన్న రకానికి రూ 500 బోనస్ అందిస్తున్నామని తెలిపారు. రైతుల వద్ద నుంచి చివరి గింజ వరకు కొనుగోలు చేశామన్నారు. ఈ ఏడాదిలో త్వరలో కొత్త కార్డులు ఇవ్వడంతోపాటు రేషన్ దుకాణ ద్వారా ప్రతి కుటుంబ సభ్యులకి 6 కేజీల చొప్పున సన్న బియ్యం అందిస్తామని తెలిపారు. హుజూర్ నగర్ వంద పడకల ఏరియా ఆసుపత్రిలో స్కానింగ్ సెంటర్, డయాలసిస్ కేంద్రం తో పాటు ఇతర మౌలిక వసతులకు కోట్లాది రూపాయలు కేటాయించాలని తెలిపారు. హుజూర్ నగర్ నుంచి మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వరకు రహదారిని రూ.80 కోట్లతో 4 లైన్ల రహదారిగా మార్చేందుకు పనులు ప్రారంభి స్తున్నట్లు తెలిపారు. హుజూర్ నగర్ ఫణిగిరి గట్టు వద్ద అదన పు న్యాయస్థానాల నూతన భవన నిర్మాణాల కొరకు 2.35 ఎకరాలు కేటాయించా మని త్వరలో అదనంగా మరొక ఎకరం స్థలం ఇస్తున్నట్లు తెలిపారు. న్యాయవాద వృత్తికి సమాజంలో ఎంతో ఉన్నత స్థానం ఉందని తెలుపుతూ భారత స్వాతంత్ర పోరాటం, తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదులు అమోఘమైన పాత్ర పోషించారని కొనియా డారు. హుజూర్ నగర్ సబ్ జైల్ లో ఖైదీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. సబ్ జైల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు నిధులు విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి సబ్ జైలు ఖైదీలతో ముచ్చటించటం తో పాటు వారితో కలిసి అల్పాహారం స్వీకరించా రు, అలాగే బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్ కు మార్ రెడ్డిని శాలువాలు బొకే లతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్ష లు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, అదనపు ఎస్పీ నాగేశ్వర రావు, కోదాడ డి.ఎస్.పి ఎం శ్రీధర్ రెడ్డి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సాముల రామిరెడ్డి, కార్యదర్శి జక్కుల వీరయ్య, ఎర్నేని వెంకటరత్నం బాబు, సిఐ జి చరమందరాజు, సబ్ జైలర్ మంగతా నాయక్, ఏజీపీ లు శ్రీ.రేణుకా దేవి, బానోతు సురేష్ కుమార్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బొబ్బ కోటిరెడ్డి, ఎస్ఐ లు ముత్తయ్య, చలి కంటి నరేష్,న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, నారపరాజు శ్రీనివాసరావు, కుక్క డపు బాలకృష్ణ, నారపు రాజు శ్రీనివాసరావు, నట్టే సత్యనారా యణ, కుక్కడపు సైదులు, ఎం ఎస్ రాఘవరావు, ప్రదీప్తి, దీపిక, సైదా హుస్సేన్, ధూళిపాల శ్రీనివాసరావు, మీసాల అంజయ్య, రవికుమార్, కృష్ణయ్య, స్థానిక నేతలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరించిన హలియా సీఐ

హలియా, ప్రభాతవార్త, జనవరి 1:



హాలియా మున్సిపాలిటీ పరిధి లోని టైం పాఠశాలలో నూతన సంవత్సర క్యాలండర్ ను హలియా సీఐ జనర్ధన్ గౌడ్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన సంవత్సరం లో ప్రజలు అందరు ఆయు ఆరోగ్యలతో, సుఖ సంతోషాలతో ఉండాలి అని కోరారు. అనంతరం విధార్థులతో అయిన మాట్లాడుతూ సమాజం లో ఎలా ఉండాలి అనేది విద్యార్థి దశ నుండి అలవాటు చేసుకోవాలి అని విద్యార్థులు అందరు ఉన్నత స్థానానికి చేరుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్స్ మంద నరేందర్ రెడ్డి, కత్తి కోటి రెడ్డి ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవిశ్వకర్మ మనుమయ కార్పెంటర్ సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

హాలియా, ప్రభాతవార్త, జనవరి 1:



హాలియా మున్సిపాలిటీ కేంద్రంలో శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయ సన్నిధిలో శ్రీ విశ్వకర్మ మనుమయ కార్పెంటర్ సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్ ను కార్పెంటర్ యూనియన్ అధ్యక్షుడు కాతోజు ఎల్లయ్యచారి బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు చెన్నోజు మోహనాచారి, సొనగంటి సాగరాచారి, మేలోజు శ్రీనివాసాచారి, కంచోజు కృష్ణమాచారి ప్రధాన కార్యదర్శి పోలోజు శేఖరా చారి , నాగార్జున పరిపూర్ణాచారి, ఉపాధ్యక్షులు తాడోజు యాదగిరి చారి, బొడ్డుపల్లి సైదాచారి, కోశాధికారి నాగార్జున బ్రహ్మాచారి, ముఖ్య సలహాదారులు మెరుపోజు శ్రీనివాస చారి, బొడ్డుపల్లి ద్రోణాచారి, గౌరవ సలహాదారులు పోలోజు అంజయ్య చారి, ఒరువాల లక్ష్మణాచారి, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సాయి మందిరంలో ప్రత్యేక పూజలు

నడిగూడెం, జనవరి1, ప్రభాతవార్త



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నడిగూడెం సాయిబాబా మందిరంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు ప్రజలంతా ఆయురా రోగ్యాలతో సుభిక్షంగా జీవించాలని కోరుతూ కేక్ కోసి ప్రసాదాలు పంపిణీ చేశారు. మందిర పూజారి రాజశేఖర్ శర్మ నడిగూడెం సాయి మందిరం లో ప్రత్యేక పూజలు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నడిగూడెం సాయిబాబా మందిరంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుభిక్షంగా జీవించాలని కోరుతూ కేక్ కోసి ప్రసాదాలు పంపిణీ చేశారు. మందిర పూజారి రాజశేఖర్ శర్మ ప్రత్యేక ఆశీస్సులు అందజేశారు నూతన సంవత్సరంలో అందరికీ శుభాలు కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు రేపాల పురుషోత్తం ఎం వెంకటరమణారావు బి మహేష్ గజ్జి అప్పారావు ది వేల శ్రీనివాసరావు వందనపు సూర్యప్రకాశరావు మోహన్ రావు దయాకర్ మోహన్ కృష్ణమూర్తి సుజాత రేపాల ఉషారాణి పద్మావతి భారతమ్మ నరసింహారావు వెంకటరత్నం, పాల్గొన్నారు. ప్రత్యేక ఆశీస్సులు అందజేశారు కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు రేపాల పురుషోత్తం ఎం వెంకటరమణారావు బి మహేష్ గజ్జి అప్పారావు , శ్రీనివాసరావు వందనపు సూర్యప్రకాశరావు మోహన్ రావు దయాకర్ మోహన్ కృష్ణమూర్తి సుజాత రేపాల ఉషారాణి పద్మావతి భారతమ్మ నరసింహారావు వెంకటరత్నం, పాల్గొన్నారు.

## పార్దేవ దేహానికి నివాళులర్పించిన బిజెపి రాష్ట నాయకులు

హాలియా, ప్రభాతవార్త, జనవరి 1:



అనుముల మండలం మదారిగూడెం గ్రామానికి చెందిన రెక్కల వాసుదేవరెడ్డి మృతిచెందగా బుధవారం హాలియాలో ఆయన నివాసంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట బిజెపి సాగర్ నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ చలమల వెంకట్ రెడ్డి, బేదుదురు వెంకటరెడ్డి, మల్లారెడ్డి, కుండి గొర్ల రాజశేఖర్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## దేవాలయానికి బీరువా బహుకరణ

కట్టంగూర్, జనవరి 1, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయానికి మూడుదుడ్ల సాయిలు లక్ష్మమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు, కోడళ్ళు దేవాలయానికి బీరువాను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి పెండ్యాల శివప్రసాద్ శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ ఎరుకల శ్రీనివాస్ గౌడ్, మూడుదుడ్ల సాయిలు లక్ష్మమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సింగరాజుపల్లిలో క్యాలెండర్ ఆవిష్కరణ

డిండి, జనవరి 1, ప్రభాతవార్త



మండలంలోని సింగరాజు పల్లి గ్రామంలో యంగ్ డైనమిక్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమాన్ని యూత్ సభ్యులంతా కలిసి గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో నిర్వహించారు. గత 13 సంవత్సరాల నుంచి యువతకు క్రికెట్ టోర్నమెంట్లు, యువతను ప్రోత్సహించాలి అనే ఉద్దేశంతో ముగ్గుల పోటీలు, డాన్స్ పోటీలు, పాటల పోటీలు నిర్వహించడం జరిగింది. ముందు ముందు కూడా గ్రామ అభివృద్ధి కోసం, గ్రామంలోని యువతకు నైపుణ్య అభివృద్ధి కోసం పాటుపడతామని యూత్ అధ్యక్షులు వడ్లకొండ అల్లాజి, సభ్యులు తెలిపారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

నార్కట్‌పల్లి, జనవరి 1 ప్రభాతవార్త

నల్లగొండ జిల్లా పరిషత్ తాజా మాజి చైర్మన్ బండ నరేందర్ రెడ్డిని బుధవారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు నార్కట్‌పల్లి మండల ప్రజా పరిషత్ తాజా మాజి వైస్ చైర్మన్ కల్లూరి యాదగిరి, మాజి ఎంపిటి2 పుల్లెంల ముత్తయ్య , ప్రజ్ఞాపురం రామకృష్ణ తదితరనాయకులు కార్యకర్తలు.

## ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ మండల నాయకులు

అనంతగిరి జనవరి 01 ప్రభాత వార్త:

కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా అనంతగిరి మండల కేంద్రానికి చెందిన చింతకుంట్ల సూర్య ను నియమించిన సందర్భంగా కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డిని మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సుధా బ్యాంక్ సేవలు అభినందనీయం

కోదాడ, జనవరి 1, ప్రభాతవార్త:

సుధా బ్యాంకు 2025 నూతన సంవత్సర డైరీ క్యాలెండర్ ను బుధవారం ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుధా బ్యాంకు 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యాజమాన్యానికి, ఖాతాదారులకు, బ్యాంకు సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. గత 25 సంవత్సరాలుగా ఖాతా దారులకు మెరుగైన సేవలందిస్తూ ప్రజలందరి మన్ననలు పొందిందని



తెలిపారు. బ్యాంకు తక్కువ వడ్డీకి అందించే అనేక విద్యా, వ్యాపార, గృహ బంగారం, వాహన రుణాలు, చిన్న తరహా పరిశ్రమలు స్థాపించుకొని ఉపాధి మార్గాలను పొంది ఆర్థికంగా స్థిరపడాలన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ బ్రాంచ్ మేనేజర్ చెన్నూరు రవి కుమార్,బ్యాంకు నిర్వహణ బోర్డు చైర్మన్ స్వామి వెంకటేశ్వర్లు, సభ్యులు ఇరుకుళ్ళ చంద్ర శేఖర్ , వెంపటి వెంకట రమణ , బ్యాంకు ఖాతా దారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా చిట్టిపోలు రాజశేఖర్ జన్మదిన వేడుకలు

చిట్యాల రూరల్, జనవరి 01, ప్రభాతవార్త :



చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన సుశ్రుత గ్రామీణ వైద్యుడు చిట్టిపోలు రాజశేఖర్ జన్మదిన వేడుకలను బుధవారం ఆగ్రామానికి చెందిన పలువురు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతో కేకు కట్ చేయించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్లు, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ రోగులకు మరిన్ని వైద్యసేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బత్తుల మల్లేష్ గౌడ్, బొడిగె బాలరాజు, బొడిగె అంజయ్య గౌడ్, చెరుకు ప్రవీణ్, చెరుకు వెంకటేష్, నమ్ముల క్రాంతి, బొడిగె లింగస్వామి, కొయగూర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత సామాజిక బాధ్యత

### రహదారి భద్రత నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలి

**కోదాడ, జనవరి 1, ప్రభాతవార్త:** రహదారి భద్రత సమాజంలో అందరి బాధ్యత అని టిపిసిసి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవేటి రామారావు, మునిసిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ లు అన్నారు. బుధవారం పట్టణం లో రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వ హించిన జాతీయ రహదారి భద్రత మాసోత్స వాల ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడారు. ప్రమాదాలకు అజాగ్రత్త ఒక్కటే ప్రధాన కారణమని, జాగ్రత్తగా ఉంటే ప్రమాదాలు జరగవన్నారు ప్రభుత్వం నిర్దేశించిన భద్రత నిబంధనలను డ్రైవర్లు పాటించాలని సూచించారు. వాహనాల డ్రైవింగ్ లో నిర్లక్ష్యం వహిస్తే తమ ప్రాణం తో పాటు ఇతరుల ప్రాణాలు కూడా పోతాయని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ,అతివేగం, అజాగ్రత్త, ఓవర్ లోడ్ వంటివి ప్రమాదాలకు కారణం అవుతు న్నాయన్నారు. కోదాడ ఎం వి ఐ షేక్



జిలాని మాట్లాడుతూ ప్రతి వాహన డ్రైవర్ రోడ్డు భద్రత నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు నిబంధనలను అతిక్రమించడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. జిల్లా రవాణా శాఖ ప్రమాదాల నివారణకు అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. జనవరి ఒకటి నుంచి 31 వరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్స వాలను నిర్వహించి రోడ్డు భద్రత నిబంధనలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తామన్నారు. నిబంధనలను అతిక్రమించి వాహనాలు నడిపే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. కోదాడ పరిధిలో జాతీయ రహదారిపై ఎక్కడెక్కడ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందో ఆయన డ్రైవర్లకు వివరించారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటించి ఆనందంగా జీవించాలని సూచించారు పై అధికారుల ఆదేశాల మేరకు వాహనదారులకు ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తా మన్నారు భద్రత మాసో త్సవాల్లో అందరూ భాగస్వాములు కావా లన్నారు. ఎం విఐ జిలాని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కేఎల్ఎన్ ప్రసాద్, లారీ అసోస యేషన్ రాష్ట్ర నాయకులు రామినేని శ్రీనివాస రావు, బిఎస్ఎన్ఎల్ టాక్సీ అడ్డ అధ్యక్షులు గరిడేపల్లి రమేష్, కార్యదర్శి చేపల శీను, వైస్ చైర్మన్ వాసు, బస్టాండ్ టాక్సీ అడ్డ అధ్యక్షులు పల్లపు వెంకన్న, వైస్ చైర్మన్ ఉసిరికాయల సుబ్బయ్య, కార్యదర్శి ఇరుగు నిరంజన్, ఆయా టాక్సీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

*నడిగూడెం, జనవరి 1, ప్రభాతవార్త*

మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. 2024 సంవత్సరానికి గుడ్ బై చెప్తూ 2025 సంవత్స రానికి స్వాగతం పలికారు. కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మహిళలు గృహాల ముందు రంగులతో ముగ్గులను వేశారు. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వేసిన ముగ్గులు ఆకర్షించాయి. గ్రామాల్లో వీధులన్నీ రంగురంగుల ముగ్గులతో నిండిపోయాయి. దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేపట్టారు. నూతన సంవత్సరంలో శుభాలు కలగాలని మంచి జరగాలని భగవంతుని ప్రార్థించారు. స్థానిక శ్రీ కోదండ రామస్వామి, సాయిబాబా మందిరము, ఆంజనేయ స్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు, రాజశేఖర్ శర్మ ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు చేశారు. ప్రభుత్వము సెలవు ప్రకటించడంతో పిల్లలు పెద్దలు యువతి యువకులు ఆనంద ఉత్సవాలతో వేడుకల్లో పాల్గొన్నారు. కొత్త ఆశలతో నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టారు. డిసెంబర్ 31 సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు చోటు చేసుకోకుండా



పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రశాంత వాతావరణంలో డిసెంబర్ 31, నూతన సంవత్సర వేడుకలు జరుపుకునేలా పోలీసులు అన్ని రకాల చర్యలు తీసుకున్నారు. ప్రతి ఒక్కరు కేక్ కట్ చేయడంతో బేకరీల్లో కేకులకు డిమాండ్ పెరిగింది. ధరలు పెంచినప్పటికీ వెనకాడకుండా కేకులు కొనుగోలు చేసుకుని కట్ చేశారు. వాట్సాప్ లో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ మెసేజ్లు పంపుకున్నారు. మొబైల్స్ ద్వారా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలి

*మునగాల జనవరి 1 ప్రభాతవార్త*



ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో భవన నిర్మాణ కార్మికులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఎస్.కె దస్తగిరి అన్నారు . స్థానిక సిఐటియు కార్యాలయంలో ఆ సంఘం బుధవారం సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక నిర్మాణాలు గావిస్తున్న నిర్మాణరంగ కార్మికులకు సొంత గూడు లేక అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో భవన నిర్మాణ కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే 60 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికునికి 6000 పెన్షన్ సదుపాయం కల్పించాలని గత ప్రభుత్వం ఇచ్చిన మోటార్ సైకిల్ హామీని ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయాలని, వెల్ఫేర్ బోర్డులో ఉన్న పెండింగ్ క్లెయిమ్ లను తక్షణమే పరిష్కరించాలని కోరారు. దళార్లు విచ్చలవిడిగా ఇప్పిస్తున్న వెల్ఫేర్ బోర్డు బోగస్ కార్డులను యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి నాగేంద్రబాబు టౌన్ అధ్యక్షుడు అల్లి నాగరాజు సహాయ కార్యదర్శి కోల ఆంజనేయులు సురభి రమేష్ ఎస్ కే జానీ పాషా కనకయ్య నరేష్ పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కి శుభాకాంక్షలు తెలిపిన మాశెట్టి

*కోదాడ, జనవరి 1, ప్రభాతవార్త*



సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మా శెట్టి అనంత రాములు కోదాడ శాసనసభ్యురాలు నలమాధ పద్మావతి రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, పుష్ప గుచ్చం అందజేసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల అంకితభావంతో పనిచేస్తూ హుజూర్నగర్ కోదాడ నియోజకవర్గాలను వేలాది కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించడం ఈ ప్రాంత ప్రజల అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఒక సంవత్సర కాలంలో వేలకోట్ల రూపాయలతో అభివృద్ధికి శ్రీకారం చుట్టినందుకు ఉత్తమ్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంపటి వెంకటేశ్వరరావు, కోదాడ పట్టణ కాంగ్రెస్ కోశాధికారి గరినే శ్రీధర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు వంగవేటి శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

కోదాడ వార్త



## దెబ్బతింటున్న రహదారులు

*నడిగూడెం, జనవరి 1, ప్రభాతవార్త*

వ్యవసాయ పనులు ప్రారంభం కాగానే రహదారులపై రద్దీ పెరుగుతుంది. ప్రస్తుతం యాసంగి వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. మరో పది రోజుల్లో నాట్లు వేసే ప్రక్రియ పూర్తి కానుంది. రహదారులపై ట్రాక్టర్లకు వీల్స్ పెట్టుకుని వెళుతుండడంతో గీతలు పడి రహదారులు దెబ్బ తింటున్నాయి. లక్షల రూపాయలు వెచ్చించి బీటీ రహదారులను నిర్మించి నప్పటికీ అనతి కాలంలోనే దెబ్బతింటున్నాయి. దీంతో ప్రభుత్వ లక్ష్యం దెబ్బతింటుంది. దెబ్బతిన్న రహదారుల మరమ్మతులకు ప్రతిసారి నిధులు మంజూరు చేయాలంటే ఇబ్బందిగా మారింది. ఏళ్ల తరబడి తిరిగి దెబ్బతిన్న రహ దారులు మరమ్మతులకు నోచుకోక ప్రజలు ఇబ్బందులకు గురవు తున్నారు. ట్రాక్టర్లకు వీల్స్ ఏర్పాటు చేసుకొని రహదారులపై ప్రయాణిస్తున్న వారి విషయంలో అధికారులు నిఘా ఉంచి చర్యలు తీసుకోకపోతే రహదారులు పూర్తిస్థాయిలో దెబ్బతినే ప్రమాదం ఉంది. మండలంలోని రామాపురం, సిరిపురం, కాగిత రామచంద్రపురం, బృందావనపురం, వేణుగోపాలపురం, రత్నవరం తదితర గ్రామాలకు రహదారులకు ఇరువైపులా వ్యవసాయ భూములు ఉన్నాయి. నిత్యం ఎంతో మంది రైతులు ఈ రహదారుల గుండా ప్రయాణిస్తుంటారు. ట్రాక్టర్లకు వీల్స్ ఏర్పాటు చేసుకొని రోడ్లపై ప్రయాణించకుండా జాగ్రత్తలు తీసుకుంటే పదికాలాలపాటు రహదారులు దెబ్బతినకుండా ఉంటాయి. ఈ విషయంలో అధికారులు రైతులను చైతన్యపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలు అభిప్రాయపడుతున్నారు.

## నూతన సంవత్సరంలోనైనా.. రహదారి నిర్మాణం జరిగేనా

*నడిగూడెం, జనవరి 1, ప్రభాతవార్త*

మండలంలోని నారాయణపురం క్రాస్ రోడ్డు నుండి గ్రామ వెలుపల వరకు కిలోమీటర్ దూరం రహదారి అధ్వానంగా తయారైంది. గుంతలు పడి కంకర తేలి పాదా చారులు సైతం నడిచి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. గత ఆరేడు సంవత్సరాలుగా బీటీ రోడ్డు నిర్మాణము జరగడం లేదు. నారాయణపురం గ్రామ వెలుపల నుండి సిరిపురం మీదుగా వల్లాపురం వరకు బిటి రోడ్డు నిర్మాణము యుద్ధ ప్రాతిపదికపై చేశారు. కిలోమీటర్ రోడ్డు మాత్రం మధ్యలోనే వదిలేయడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. పలు రాజకీయ పక్షాల నాయకులు ఆందోళనలు కూడా చేపట్టారు. అయినప్పటికీ పాలకులు స్పందించలేదు. నిత్యం ఈ రహదారి గుండా మండలంలోని ఎన్నో గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. రద్దీగా ఉండే రహదారి అధ్వానంగా ఉండడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. నూతన సంవత్సరంలోనైనా రోడ్డు నిర్మాణము జరిపించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

*మునగాల జనవరి 1 ప్రభాతవార్త*



మండల పరిధిలోని పలు గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు, ఈ సందర్భంగా చిన్న పెద్ద గడిచిన సంవత్సరానికి వీలుకోలు తెలుపుతూ నూతన సంవత్సర వేడుకలకు స్వాగతం పలుకుతూ సందడి వాతావరణం లో నిర్వహించుకున్నారు. ప్రతి గ్రామంలో యువత కేకులు కట్ చేసి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. అలాగే మహిళలు ఇండ్ల ముందు ప్రత్యేకంగా ముగ్గులు వేసి రంగవల్లులు ప్రదర్శించారు. ఈ ముగ్గులు చూపర్లకు కనువిందు చేశాయి. నూతనసంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బందితో మంగళవారం రాత్రి మండల కేంద్రంలో పలు గ్రామాల్లో ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

# రోడ్డు భద్రతల పై అవగాహన పెంచుకోవాలి

–ప్రమాద రహిత జిల్లాగా గుర్తింపు తేవాలి
–జిల్లా రవాణా శాఖ అధికారి సాయికృష్ణ



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** దేశ వ్యాప్తంగా జనవరి 1 నుండి 31 వరకు జరుపుకునే 'జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలపై 2025 అవగాహన పెంచుకొని, ప్రమాదాలు జరగకుండా చూడాలని యాదాద్రి భువనగిరి జిల్లా రవాణా అధికారి సాయికృష్ణ కోరారు. బుధవారం యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో లో జరిగిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్ ఉద్యోగులు విధి నిర్వహణలో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, రోడ్డు ప్రమాదాలు జరుగకుండా, ప్రమాద తీవ్రత తగ్గించే విధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో, యాదాద్రి భువనగిరి జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా గుర్తింపు తేవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఇటీవల యాదగిరిగుట్ట కొండపైన ఘాట్ రోడ్డులో జరిగిన ప్రమాదంలో ప్రాణ నష్టం జరుగకుండా ప్రమాద తీవ్రతను తగ్గించిన యాదగిరిగుట్ట డిపో డ్రైవర్ నరసింహ ను అభినందించి శాలువాతో సత్కరించారు. యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల జరుగకుండా తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. అనంతరం ఆర్టీసీ సిబ్బంది తో కలిసి "జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు2025" స్టిక్కర్లను, బ్యానర్ల ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఇమ్రాన్, ఆర్టీసీ అసిస్టెంట్ ఇంజనీర్ హనుమా నాయక్, అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్, యాదగిరిగుట్ట డిపో డ్రైవర్లు, కండక్టర్లు మరియు గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## సౌమ్య విద్యామందిర్ లో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు

*చిట్యాల రూరల్, జనవరి 01, ప్రభాతవార్త :*



మూడు వందల అరవై అయిదు రోజుల కాలాన్ని మూటగట్టు కొని 2024 వెళ్లిపోయింది. మరో పన్నెండు నెలల కాలాన్ని 2025 మోసుకొచ్చింది. కొత్త ఆశలతో సాగమంది.. మార్పును స్వాగతించమంది. గడిచిన ఏడాదిలో జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటూ.. కొంగొత్త ఆశలకు ఊపిరిపోస్తూ ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ పాఠశాలలో ప్రిన్సిపాల్ బొడిగె విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. 2024 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ... కొత్త ఆశలు,



కొత్త లక్ష్యాలతో 2025 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ సందడి చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ఆయన భారీ కేకును కోసి పంపిణీ చేశారు. విద్యార్థులు పరస్పరం విష్ యూ ఏ హ్యాపీ న్యూ ఇయర్ అంటూ శుభాకాంక్షలు చెప్పుకొన్నారు. నూతన సంవత్స రంలో ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలని, చదువుల్లో విద్యార్థులు రాణించాలన్నారు. నూతన వత్సరం అందరికీ శుభప్రదం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, మునుకుంట్ల వేణు, ఈరమల్ల లూసిక, మునుకుంట్ల స్వాతి, బెల్లంకొండ రాజేశ్వరి, విద్యార్థులు ఆనంది, విన్ని, క్రితిక్ష, వర్షిత, శివసాయి, మల్లికార్జున్, శ్రీనాథ్, యశ్వంత్, విశ్వసాయి, మత్స్యగిరి, జ్యోతి, ఇందు, రిషాకుమారి, సుప్రీత్, ప్రణీత్, శివతేజ, రిషిక, శ్రీకృష్ణప్రియ, పవిత్ర, ప్రణవి, కావ్య, సారిక, హన్సిక, మెహ్రీన్, వేదశ్రీ, రిచిత, సహస్ర, లక్ష్మీప్రసన్న, అనుశ్రీ, ఆరాధ్య, పృథ్వీరాజ్, అఖిల్, దిలీప్, కార్తీక్, మహేందర్, శ్రీరామ్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా బడుగు అరుణ

**చిట్యాల రూరల్, జనవరి 01, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమి కోన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయినీ బడుగు అరుణ ఎన్నికయ్యారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో డిసెంబర్ 28 నుండి 30 వరకు జరిగిన టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర 6వ విద్యా, వైజ్ఞానిక మహాసభలలో ఆమెను రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆమె ప్రస్తుతం నల్లగొండ జిల్లా కమిటీ ఉపాధ్యక్షురాలిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా ఉపాధ్యక్షురాలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా సంఘం అభివృద్ధికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. హక్కులు, బాధ్యతలు ఉద్యమానికి రెండు నేత్రాలుగా అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ అనే ఆశయాలతో విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ పెంచటం, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సంఘపక్షాన కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతిఒక్కరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా బడుగు అరుణ ఎన్నికైన నేపథ్యంలో చిట్యాల మండల శాఖ అధ్యక్షులు ఏశమల్ల నాగయ్య, ప్రధాన కార్యదర్శి గడగోజు సతీష్ ఉపాధ్యక్షులు రంగా రామలింగయ్య, యం. జానకి, కోశాధికారి తోట చంద్రశేఖర్, సీనియర్ నాయకులు పూర్వ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పూర్వ జిల్లా కార్యదర్శి కుకుడాల గోవర్ధన్, కాలం అనంతరెడ్డి, కొండకింది అంజిరెడ్డి ఆమెను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## రంగురంగుల ముగ్గులతో నూతన సంవత్సరానికి స్వాగతం

*నార్కట్పల్లి, జనవరి 1 ప్రభాతవార్త*



ఎన్నో తీపి జ్ఞాపకాలు, తీరని ఆవేదనలు, మంచి చెడులతో కూడిన 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ అందరికీ అంతా మంచే జగరాలనే ఆకాంక్షతో రంగురంగుల రంగవల్లులతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు మండల ప్రజలు. నార్కట్పల్లి మేజర్ గ్రామపంచాయితీ కార్యాలయంలో గ్రామ పంచాయితీ సిబ్బంది అందరూ కలిసి చక్కని రంగవల్లులను తర్చి దిద్ది నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

## బిలీవర్స్ బాప్టిస్ట్ చర్చిలో చీరల పంపిణీ

*నేరేడుచర్ల జనవరి 1 ప్రభాతవార్త*



నూతన సంవత్సరం సందర్భం గా నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని పోస్ట్ ఆఫీస్ బజార్లో బిలీవర్స్ బాప్టిస్ట్ చర్చిలో మహిళలకు బుధవారం మున్సిపల్ చైర్మన్ బచ్చులకూరి ప్రకాష్ వైస్ చైర్మన్ అలక సరితలు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద మహిళలకు బాప్టిస్ట్ బిలీవర్స్ చర్చ్ వారు చీరలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఒకటో వార్డు కౌన్సిలర్ కొనతం చిన్న వెంకటరెడ్డి కౌన్సిలర్ వేమూరి నాగవేణి నాయకురాలు కొనతం మంజుల బచ్చులకూరి సునంద చర్చి పాస్టర్ రీడ్జోన్ తదితరులు పాల్గొన్నారు

## పారిశుద్ధ సిబ్బందికి దుస్తుల పంపిణీ

*నేరేడుచర్ల జనవరి 1ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలంజానాలదిన్న గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రముఖ పారిశ్రామికవేత్త రావులపల్లి ప్రసాద్ రావు విరాళంగా అందించిన నూతన వస్త్రాలను. బహుమతులను నేరేడుచర్ల మున్సిపాలిటీ చైర్మన్ బచ్చులకూరి ప్రకాష్. లైన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి . బహుజన సామాజిక కార్యకర్త తక్కల్ల నాగార్జున లు బుధవారం పారిశుద్ధ సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాత రావులపల్లి ప్రసాద్ ను ఆదర్శంగా తీసుకొని ఆయన స్ఫూర్తితోప్రతి ఒక్కరు సేవాదృపదాన్ని అలవాటు పరుచుకోవాలని పరిసరాలు అనుకూలాన్ని బట్టి యువత స్వచ్ఛందంగా సేవలు అందించాలన్నారు ఈ కార్యక్రమంలో గుండెబోయిన లింగయ్య అమ్మనబోయిన సోమయ్య దుర్గయ్య మోనిక దుర్గయ్య వెంకన్న పాల్గొన్నారు

## నూతన సంవత్సరానికి మంచుతో స్వాగతం

*నేరేడుచర్ల జనవరి 1 ప్రభాతవార్త*

ఆంగ్ల సంవత్సరానికి నేరేడుచర్ల పట్టణంలో అహల్లాదకరమైన వాతావరణంతో మంచుతో బుధవారం ఉదయం స్వాగతం పలికింది. ప్రస్తుత చలికాలంలో మొట్టమొదటిసారిగా నేరడుచర్ల పట్టణంలో బుధవారం తెల్లవారుజామున పూర్తిగా మంచమయంతో నిండిపోయింది. దట్టమైన మంచు పొగ వ్యాపించడంతో రహదారులపై ఎదురెదురుగా వస్తున్న వాహనాలు సైతం సక్రమంగా కనిపించలేదు. గృహాలు వివిధ భవనాలు మంచుతో నిండిపోవడంతో విహార ప్రదేశం లాగా కనిపించింది. దేవాలయాలు సైతం మంచుతో నిండిపోవడంతో నూతన సంవత్సర ప్రారంభ పూజలకు వచ్చిన భక్తులకు కనువిందు చేసింది. ఉదయం 8 గంటల వరకు మంచుతో నిండి ఉండడం వలన ప్రయాణికులు ప్రజలు అసౌకర్యానికి గురయ్యారు.

## మిరాకిల్ చర్చ్ నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ.

*రాజాపేట జనవరి 1 ప్రభాతవార్త.*

జి.వి. క్రిస్టియన్ సేవాసమితి అధ్యక్షుడు సాక్షి పాత్ర మినిస్ట్రీ వ్యవస్థాపకులు, మిరాకిల్ ప్రేయర్ చర్చి సంఘ బాధ్యుల చేతుల మీదుగా బుధవారం నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. అనంతరం నూతన సంవత్సరం లో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆశాభవం వ్యక్తం చేశారు. హాజరైన భక్తులలో ముఖ్యులు ప్రమోద్ రెడ్డి, కుమారు, ప్రవీణ్ రెడ్డి, సిల్వాను, జీవన్ రెడ్డి, లూదియా, ఎస్తేర్ రాణి, రూతు, పరిమళ, సాత్విక్, దివ్య, నిర్మల, పినహాస్ రెడ్డి, ఫిలమోన్ రెడ్డి. తదితర క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు. అంతకుముందు క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు



# నిరుపేదల సమక్షంలో నూతన సంవత్సర వేడుకలు


**...గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు,అరుణ**

*చండూరు,జనవరి1,(ప్రభాతవార్త):*



రెండు సంవత్సరాలవరకు ప్రతి నెల 22మంది నిరుపేదలకు ఒక్కక్కరికీ వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణి చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, అరుణ 2024వ సంవత్సరం జనవరి నెల 1వ తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో " నిరుపేదలకు నిత్యావసర సరకుల పంపిణి" కార్యక్రమం బుధవారం స్థానిక గాంధీజీ విద్యాసంస్థలో యందు 13వ నెల నత్యావసర సరుకులను పంపిణి చేయడం జరిగింది. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసులు అరుణ నిరుపేదల సమక్షంలో కేక్ కట్ చేసి వారికి తినిపించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ జీవితం ఉన్నంతవరకు గాందీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీతోపాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని, నిత్యావసర సరుకులు అందుకుంటున్న పేదలు మీరిచ్చే సరుకులు నెల రోజులు సరిపోతున్నాయని,ఆ సరుకులతో వంట చేసుకుని తింటూ ఆరోగ్యంగా జీవిస్తున్నామని ఆనందభాష్పాలతో తెలియజేస్తున్నారని ,నిరుపేదల కళ్లలో ఆనందాన్ని చూడటమే గాంధీజీ ఫౌండేషన్ లక్ష్యమని అన్నారు.గాంధీజీ ఫౌండేషన్ పేదల పక్షపాతి అని ,ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తూనే ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ స్కూల్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి , వెంకటేశ్వర్లు,రమేష్,బోడ యాదయ్య,బుషిపాక యాదగిరి,బోడ విజయ్,గోపి,తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు వార్త



## వృధ్దురాలిని గాయపరిచి చోరీ

*చింతపల్లి,జనవరి1,(ప్రభాతవార్త):*



అర్ధరాత్రి సమయంలో దొంగలు ఓ ఇంట్లోకి ప్రవేశించి వృధ్దురాలిని గాయపరిచి 8 తులాల బంగారం,20 తులాల వెండి,లక్ష 50వేల రూపాయల నగదును దోచుకెళ్లిన ఘటన బుధవారం తెల్లవారుజామున చింతపల్లి మండల పరిధిలోని రాజ్యానాయక్ తండాలో చోటు చేసుకుంది.ఎస్ఐ.యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని రాజ్యానాయక్ తండాకు చేందిన వద్యా ముత్యాలు(75) మంగళవారం రాత్రి ఇంట్లో నిద్రిస్తుండగా,తెల్లవారుజామున 2గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి ముత్యాలుపై దాడి చేసి, ఆమె మెడలో ఉన్న నగలు 8 తులాల బంగారం, బీరువాలో ఉన్న 20 తులాల వెంటి,1,50,000 నగదు అపహరించుకొని వెళ్లారు.సంఘటన స్థలాన్ని నల్లగొండ క్లూస్ టీం,దేవరకొండ ఏఎస్పీ మౌనిక,సిఐ నవీన్‌కుమార్ పరిశీలించారు.బాధితురాలి కుమారుడు వద్యా భాష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు.

*నడిగూడెం, జనవరి1, (ప్రభాతవార్త*



నూతన సంవత్సర పురస్కరించుకొని నడిగూడెం మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేశారు. నిర్వహించారు.ఈ సందర్భంగా మందిరాల్లో కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దున్న శ్రీనివాస్ , సీనియర్ పాత్రికేయులు ఎస్ ఎన్ మూర్తి, బుస్సా మహేష్, ములుగురు గోపి, తంగేళ్ల లింగయ్య, మందుల రాంబాబు, కుంచం ఉపేందర్,షేక్ రఫీ, ఉపాధ్యాయుల వెంకటేశ్వర్లు,కోటయ్య, భార్గవ్,ఎమ్మెస్ఎఫ్ నాయకులు పందిటి నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## నూతన మండల అధ్యక్ష అభిప్రాయ సేకరణ

*చింతపల్లి,జనవరి1,(ప్రభాతవార్త):*



బిజెపి నూతన మండల అధ్యక్షుని ఎన్నికల అభిప్రాయ సేకరణ మండలం లోని బూత్ అధ్యక్షులు,బిజెపి క్రియాశీల సభ్యులతో గురువారం పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు బొడ్డు మహేష్‌గౌడ్,కట్ట సైదులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతపల్లి మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ అధ్యక్షతన బిజెపి మండలంలోని బూత్ అధ్యక్షులు ,బిజెపి క్రియాశీల సభ్యుల సమావేశం ఏర్పాటు చేయబడు తుందని, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా చింతపల్లి మండల ఎన్నికల అధికారి నేతాల వెంకటేష్ యాదవ్,మండల ఎన్నికల పర్యవేక్షకులు నూకల వెంకటనారాయణరెడ్డి పాల్గొని నూతన బిజెపి మండల అధ్యక్షని ఎన్నిక కొరకు అభిప్రాయ సేకరణ చేస్తారని తెలిపారు.ఈ సమావేశానికి మండలం లోని బూతు అధ్యక్షులు,బిజెపి క్రియాశీల సభ్యుల నుండి అభిప్రాయ సేకరణ, సూచన ఉన్న ప్రతి ఒక్కరూ హాజరై తమ అభిప్రాయాలను తెలియజేసి నూతన అధ్యక్షుని ఎన్నికకు సహకరించాగలరని కోరారు.

## సాయి సన్నిధిలో అయ్యప్పస్వామి మహాపడిపూజ మహోత్సవం

*చింతపల్లి,జనవరి1,(ప్రభాతవార్త):*



చింతపల్లి మండల కేంద్రంలో కొలువై ఉన్న శ్రీ శిరిడిసాయి సన్నిధిలో ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనుంజయ ఆధ్వర్యంలో బుధవారం ఆయ్యప్పస్వామి మహాపడిపూజ మహోత్సవం కార్యక్రమాన్ని కన్నుల పండుగగా,అంగరంగవైభవంగా నిర్వహించారు. అలంకార బ్రహ్మ శ్రీమాన్ శృంగారం ఆత్రేయచార్యులు నేతృత్వంలో లక్ష్మి గణపతి హోమం,బాబాకు మంగళస్నానం,అయ్యప్పస్వామికి 108 కిలోల నెయ్యితో అభిషేకం ,అనంతరం మహాపడిపూజ అంగరంగవైభవంగా నిర్వహించారు.సుదూర ప్రాంతాల నుండి సాయి భక్తులు,అయ్యప్ప భక్తులు సాయిసన్నిధికి చేరుకొని పూజా కార్యక్రమాలను కన్నులారా తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. మహాపడిపూజ మహోత్సవాన్ని విజయవంతం చేసిన సాయి భక్త జనులందరికీ పేరుపేరునా ఆలయ ట్రస్ట్ చైర్మన్ మంచికంటి ధనుంజయ,ఆయల పాలకవర్గం ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి వెంకటయ్య,ఉపాధ్యక్షుడు కుంభం పుల్లారెడ్డి,కోశాధికారి ఊరె కృష్ణయ్య,తడకమళ్ల శ్రీను,ధన్యవాదాలు తెలియజేశారు.

## ఆనందోత్సవాలతో నూతన సంవత్సర వేడుకలు

*చండూరు,జనవరి1,(ప్రభాతవార్త):*



ఆనందోత్సవాల మధ్య బుధవారం ఘనంగా నూతన సంవత్సర వేడుకలు చండూరు వాకర్స్ కమిటీ అధ్యక్షులు నాగిళ్ల నరసింహ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కొరిమి ఓంకారం, అబ్బనబోయిన అంజయ్య, బోయపల్లి రాములు,బొడ్డు ముత్తయ్య,కర్నాటి వెంకటేశం,నారబత్తుల విశ్వనాథం,మాదగోని ఆంజనేయులు,గంట శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## సీజ్ చేయబడిన వాహనం వేలంపాట


**..ప్రొహిబిషన్ ఎక్సైజ్ సిఐ సైదులు**

*మర్రిగూడ,జనవరి1,(ప్రభాతవార్త):*

అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరిండెంట్ ఆధ్వర్యలో నాంపల్లి మండలంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కేసులో సీజ్ చేయబడిన ఫోర్ వీలర్‌కు వేలంపాట గురువారం ఉదయం 11 గంటలకు నిర్వహించడం జరుగుందని ,ఆసక్తిగల వారు ఈ వేలం పాటలో పాల్గొనవచ్చని ప్రొహిబిషన్ ఎక్సైజ్ సిఐ సైదులు తెలిపారు.ఈ వేలం పాటలో పాల్గొనేవారు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నాంపల్లి నందు 50వేల రూపాయలను డిపాజిట్ చేసి పేరు నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు.

## గుండు లింగయ్య మృతికి మాద సంతాపం

*కట్టంగూర్, జనవరి 1, (ప్రభాతవార్త*



కట్టంగూరు మండల కేంద్రానికి చెందిన గుండు లింగయ్య మృతి చెందగా కట్టంగూరు మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి వారి మృతదేహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల ను ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ యంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, గౌడ సంఘం అధ్యక్షులు కొంపెల్లి యాదయ్య గౌడ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి, గుండు శేఖర్ గౌడ్, చిక్కుళ్ళ లింగయ్య, అయితే కొన్ని సైదులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏషోక్కలు మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు

*కట్టంగూర్, జనవరి 1, (ప్రభాతవార్త*

2025 వ నూతన సంవత్సరం సందర్భంగా కట్టంగూరు మండల కేంద్రంలోని ఏషోకల్ పార్థణ మందిరం డిసెంబర్ 31 వ రాత్రి పాస్టర్ మోసెస్ ఆధ్వర్యంలో ఆన్లైన్ ప్రేయర్లో సంఘం సభ్యులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నూతన సంవత్సరంలో ప్రవేశించిన అనంతరం సందర్భంగా ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు భీక్షమా రాజు, చేరుకు సైదులు, తోటకూర చంద్రయ్య, భాస్కర్, ఎబి నేజర్, జిల్లా యాదయ్య, మల్లయ్య, జోసెఫ్, సురేష్, విన్సీ, నయోమి, నీరజ, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు

**ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు లభించాలి**

**నూతన సంవత్సర వేడుకలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

**నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 1** నియోజకవర్గ ప్రజలకు నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.. అనంతరం నకిరేకల్ పట్టణంలోని కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని, ప్రజలందరికీ మంచి జరగాలని నూతన సంవత్సరం సందర్భంగా ఆకాంక్షించారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత నూతన లక్ష్యాలు ఏర్పాటు చేసుకొని, వాటిని చేరుకునేలా ఒక ప్రణాళికతో ముందుకు సాగాలని కోరారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో వస్తున్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఏర్పరుచుకున్న లక్ష్యాలను వచ్చే ఏడాది నాటికి చేరుకునేలా శ్రమించాలని కోరుకున్నారు.



2024 వ సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ,2025 లోకి అడుగు పెడుతున్న వేళ అందరికీ శుభం కలగాలని కోరుకుంటూ మరోసారి రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు...

## నకిరేకల్ పట్టణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ గౌడ్**



**నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 1** నకిరేకల్ పట్టణ ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర సందర్భంగా నగరికల్ మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ గౌడ్ శుభాకాంక్షలు తెలియజేస్తూ కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు ఆశయాలు లక్ష్యాలతో ముందుకు సాగాలని సుఖశాంతులతో ఉండాలని పాడి పంటలతో సిరిసంపదతో వృద్ధి చెందాలని అందరూ ఆర్థిక రాజకీయ సమాధి కంగా మృతి చెంది ఆలోచనలు ముందుకు సాగాలని ముఖ్యంగా విద్యార్థులు యువత నూతన లక్ష్యాలు పెట్టుకొని ఆ లక్ష్యాలను అందు కునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుని వాటిని మీరు చేరుకునేలా కష్టపడండి కష్టానికి తగిన ఫలితం పొందుతారు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అలాగే యువత జూదం మద్యం గంజాయి లాంటి వ్యాసనాలకు బానిసగా మారి భవిష్యత్తు అంధకారం చేసుకోకండి మత్తులో డ్రైవ్ చేసి ప్రాణాల మీద తెచ్చుకోకండి మిమ్మల్ని నమ్ముకొని మీ తల్లిదండ్రు లు భార్య పిల్లలు ఉన్నారు ఏది చేసినా చేయా లనుకున్న ఇంటర్నెట్ చేయండి మనల్ని నమ్ముకున్న వాళ్లకు తోడు ఉండండి 20 24 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 20 25 లోకి అడుగుపెడుతున్న పట్టణ ప్రజలకు శుభం కలగాలని కోరుతూ అందరికీ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు..

## చెర్వుగట్టులో స్వామి వారిని దర్శించుకున్న కలెక్టర్ దంపతులు

**నార్కట్‌పల్లి, జనవరి 1 ప్రభాతవార్త**



తెలంగాణలోని ప్రసిద్ధ శైవక్షేత్రం నల్లగొండకే తలమానికమైన తెలంగాణ శ్రీశైలంగా విరాజిల్లుతున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కలెక్టర్ దంపతులు ఇలా త్రిపాఠి, భవేష్ మిశ్రాలు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ కార్యనిర్వహణాధికారి సిరికొండ నవీన్, ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ మరియు అధికారులు అర్చక బృందం కలెక్టర్ దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. జిల్లా సబ్‌జడ్జిలు దప్తి, తేజ్ కార్తీక్ సీనియర్ జడ్జిలు కూడా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ మర్యాదలతో అధికారులు అర్చకులు స్వాగతం పలికారు. నూతన సంవత్సరం అందరికీ మంచి జరగాలని వారు ఆకాంక్షించారు, జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## నూతన సంవత్సరం అందరికీ మంచి ఫలితాలను ఇవ్వాలి

**నార్కట్‌పల్లి, జనవరి 1 ప్రభాతవార్త**



నూతన సంవత్సర ం 2025 అందరి జీవితాలలో శుభపరిణామాలను తేవాలని ఆకాంక్షించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు నకిరేకల మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య. బుధవారం చెర్వుగట్టు మాజీ ఎంపిటిసి మేకల రాజిరెడ్డి , నాయకులు కమ్మంపాటి వెంకటయ్య నార్కట్ పల్లిలోని చిరుమర్తి నివాసానికి వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు తినిపించారు. ప్రజలకు కేసీఆర్ నిస్వార్థంగా చేసిన సేవలు, అన్ని రంగాల్లో చేసిన అభివృద్ధి ఒక్కసారిగా ఆగిపోయినట్టయ్యిందని, దనిని ప్రజలు గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో ప్రజలు తప్పకుండా తమకు మంచి చేసే నాయకులనే ఎన్నుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భీమాతో కుటుంబ సంరక్షణ

**నార్కట్‌పల్లి, జనవరి 1 ప్రభాతవార్త**



బంధువులకన్నా ఎక్కువ బాధ్యత జవిత భీమాదే అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నార్కట్పల్లికి చెందిన ఎల్ఐసి ఏజెంట్ ప్రజ్ఞాపురం శివశంకర్ తన సొంత ఖర్చులతో ప్రింట్ చేసిన నూతన సంవత్సర కాలమానినిలను బుధవారం ఆయన ఆవిష్కరించారు. ప్రజల డబ్బుకు భద్రత, కుటుంబ రక్షణ ఎల్ఐసి ఇస్తుందని ఆయన అన్నారు. ప్రైవేటు సంస్థల కన్న ఎల్ఐసి సంస్థ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, అందుకు భీమా చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, వడ్డే భూపాల్ రెడ్డి, ఎల్లందుల కిట్టు, పల్లె నరేందర్ రెడ్డి, దామర ఉదయ్, నంద్యాల మధుసుధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## అంగరంగ వైభవంగా అయ్యప్ప పడిపూజ మహోత్సవం


**నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 1**



నకిరేకల్ మండల కేంద్రంలోని భీమల గడ్డలో గోపిశెట్టి గిరి గురు స్వామి శైలజ దంపతుల ఆధ్వర్యంలో బుధవారం అయ్యప్ప పడిపూజ మహోత్సవం వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు అష్టోత్తరాలు గణపతి పూజ అభిషేకాలు నిర్వహించి అనం తరం పదునెట్టాంబడి వెలిగించారు అనంతరం స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గురు స్వాములు నారి రామచంద్రస్వామి ఆరాల వెంకటేశ్వర్ల స్వామి శేషరాజుపల్లి వీరస్వామి సంజీవరెడ్డి స్వామి బొప్పిడి శ్రీనివాస్ రెడ్డి స్వామి బొబ్బిలి కృష్ణారెడ్డి స్వామి లింగరాజ్ స్వామి వెంక రెడ్డి స్వామి లక్ష్మీ కాంత్ స్వామి శ్రీనివాస్ రెడ్డి స్వామి గాదగోని మహేష్ స్వామి రాంబాబు స్వామి పాండు స్వామి కొండ దశరథ స్వామి కొడదల శ్రీను స్వామి కుంచం వెంకన్న స్వామి స్వాములు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే వీరేశం కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గాజుల సుకన్య


**నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 1**



నకిరేకల్లు లో బుధవారం నాడు నూతన సంవత్సరం సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశం స్వగృహంలో వారి దంపతులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ నకిరేకల్ మున్సిపాలిటీ నాలుగో వార్డ్ కౌన్సిలర్ గాజుల సప్న శ్రీనివాస్ పాల్గొన్నారు.

## చిరుమర్తికి శుభాకాంక్షలు తెలిపిన యువజన నాయకులు

**నార్కట్‌పల్లి, జనవరి 1 ప్రభాతవార్త**



నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యను కలిసి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు మండల బిఆర్ఎస్ మండల యువజన అధ్యక్షుడు పుల్లెంల వెంకట్ గౌడ్. కార్యక్రమంలో మండల యువజననాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల 23వ రోజు చేతులకు సంకెళ్లు వేసుకొని నిరసన

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 1*

సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ నల్గొండ కలెక్టరేట్ ముందు 23వ రోజు కూడా ఆ సంఘం ఆధ్వర్యంలో కొనసాగిన నిరవధిక సమ్మె. సమ్మెలో భాగంగా చేతులకు సంకెళ్లు వేసుకొని నిరసన తెలిపారు. 20 ఎండ్ల నుండి వెట్టి చాకిరికి గురి ఔతున్నమని, ఈ బానిస బ్రతుకుల సంకెళ్లను ప్రభుత్వమే తీసివేసి తక్షణమే పే స్కేల్ అమలు చేస్తూ విద్యా శాఖలో విలీనం చేయాలని కోరారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మెల్గూరి కృష్ణ బొమ్మగానీ రాజు మాట్లాడుతూ సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేసి ప్రభుత్వం వెంటనే స్పందించి చర్చలు జరిపి మా యొక్క డిమాండ్ లకు పరిష్కారం చూపాలని కోరారు. దీక్షకు మద్దతు గా టీయుపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇరుగు శ్రీరాములు బత్తిని భాస్కర్, రాష్ట్ర నాయకులు పాపిరెడ్డి, మీర్యాల మురళీ, శ్రీనివాస్ పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు





కంచర్ల మహేందర్, క్రాంతి కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్, ఎమ్ నీలాంబరి, మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి, మహిళా కార్యదర్శి సావిత్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ వి. సావిత్రి , కోశాధికారి పుష్పల త, సాయిలు , ఉపాధ్యక్షులు వెంకట్, జి వెంకటేశ్వర్లు,ఎర్రమల్ల నాగయ్య, ప్రచార కార్యదర్శి చందపాక నాగరాజు,బంటు రవి, లలిత, కొండయ్య, యాదయ్య, యాట వెంకట్, జి వెంకటేశ్వర్లు,ధార వెంకన్న, శ్రీనివాస్, వి రమేష్, వసంత, సుజాత, నిరంజన్, వెంకటకృష్ణ, నాగయ్య, భిక్షం, బిక్షమా చారి, మొయిజ్ ఖాన్, పరమేశ్,నాగభూషణం చారి, రహీం, పాండు నాయక్, జానయ్యా, చంద్రమౌళి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్**

**జిల్లా వ్యాప్తంగా అర్ధ రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ 246 మంది.**

**ఏలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో వేడుకలు ...**

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి ।** నల్లగొండ జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు జిల్లా ఎస్పి తెలియజేస్తూ, నూతన సంవత్సర వేడుకల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ప్రజల భద్రత కొరకు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టి తిదిదిదినివిగి నీళినిని ।విదిదినివిగి నీళినిని. ఏ లక్ష్యం గా గత మూడు రోజులుగా జిల్లా పోలీస్ యంత్రాంగం జిల్లా ప్రజలు ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించుకునేల కట్టుదిట్టమైన భద్రత





పరమైయాన చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా కేవలం 31 డిసెంబర్ నాటి అర్ధ రాత్రి మద్యం తాగి వాహనాలు నడుపుతూ 246 పట్టుబడ్డారని వీరందరినీ న్యాయ స్థానం ముందు హాజరు పరచడం ద్వారా జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మాటా డుతూ జిల్లాలో నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకోవడం అభినందనీయం అని తెలిపారు.

# కంకర తోనే సరిపెట్టారు

**17 నెలలవుతున్నా బీటీ వేస్తాలేరు నిలిచిన రూ. 7కోట్ల పనులు**

**అధ్వానంగా మారిన కాచారం,**

**శక్ర తండా గ్రామ పంచాయతీ ల రహదారి**

**రాకపోకలకు తీవ్ర ఇబ్బంది పడుతున్న కాచారం గ్రామస్తులు**





**దేవరకొండ, జనవరి 01, ప్రభాతవార్త:** రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం వేల కోట్లు కుమ్మరిస్తున్న లక్ష్యం నెరవేరడం లేదు. అధికారుల నిర్లక్ష్యం. గుత్తేదారుల అలసత్వంతో రోడ్ల నిర్మాణ పనులు ఏళ్ల తరబడి సాగుతున్నాయి. గ్రామీణ ప్రాంతంలోని రోడ్ల దీన స్థితికి చేరుతున్నాయి. ఫలితంగా ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. అందుకు నిదర్శనమే మండలం లోని కాచారం, శక్ర తండా రహదారి 17 నెలల క్రితం మొదలైన రోడ్డు నిర్మాణ పనులు ఆదిలోనే నిలిచిపోయాయి. దీంతో ప్రజలు, పాదా చారులు నానా అవస్థలు పడుతున్నారు. ఈ రహదారి నిర్మాణానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం రూ. 7 కోట్లు మంజూరు చేసింది. పనులు దక్కించు కున్న గుత్తే దారుడు హడావిడిగా ఉన్న రోడ్డును ఛిద్రం చేసి 17 నెలల క్రితం కంకర పోశారు. మళ్లీ నాటి నుండి నేటి వరకు ఏ ఒక్కరూ అటువైపు కన్నెత్తి చూడలేదు. అప్పుడు పోసిన కంకర కనుమరుగైపోయిందే తప్ప రోడ్డు నిర్మాణ పనులు పూర్తి కాలేదు. పోసిన కంకర పైకి తేలి ఆ దారి గుండా ప్రయాణించే వాహనదారులు, పాదాచారులు నాన్న ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు కిందపడి గాయపడిన సందర్భాలు ఉన్నాయని, రాత్రిళ్ళు ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంటుందని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం వాహనాలు తిరుగుతుండడంతో దుమ్ము పొగ మంచు మాదిరిగా కమ్మేస్తుండడంతో రాకపోకలు సాగించే క్రమంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు వాపోతున్నారు. రహదారి నిర్మాణ పనులు చూసి సంతోష పడ్డ ప్రజలకు చివరికి నిరాశే మిగిల్చారు. అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని కంకర తేలి అద్వానంగా ఉన్న రోడ్డు పనులను పూర్తి చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

**తీవ్ర అవస్థలు పడుతున్నాం**

రహదారి నిర్మాణ పనులు మధ్యలో నిలిచిపోవడంతో తీవ్ర అవస్థలు పడుతున్నాం. అత్యవసర పరిస్థితులలో తప్ప మిగిలిన సందర్భాలలో ప్రయాణాలు చేయలేకపోతున్నాం. నిత్యం దుమ్ము లేస్తుండడంతో రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి తక్షణమే రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి,

**బైక్ పై రావాలంటే భయమేస్తుంది**

**జక్కుల జంగయ్య, కాచారం గ్రామస్తుడు**

17 నెలల క్రితం కాంట్రాక్టర్ తాటికోల్ రోడ్డు నుండి కాచారం , మొద్దుల కుంట తండా, శక్ర తండా, బండ మీది తండా మీదుగా దేవరకొండ వరకు బీటీ రోడ్డు వేయడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 7కోట్లు మంజూరు చేసింది. కానీ గుత్తేదారుడు తాటికోల్ రోడ్డు నుండి కాచారం వరకు మట్టి రోడ్డును తవ్వి కంకర పోసి వదిలేశాడు. ఆ కంకర మీద నుంచి బైక్ పై రావాలంటే భయమేస్తుంది. ఇప్పటికైనా అధికారులు తొందరగా బీటీ రోడ్డు వేయాలి.

**తొందరగా పనులు పూర్తి చేయాలి**

**ముదిగొండ సైదులు, కాచారం గ్రామస్తుడు**

ఈ రోడ్డు మార్గాన రైతులు పొలాల వద్దకు వెళ్లి రావాలంటే ఎక్కువ సమయం పడుతుంది. కంకర తేలి ఉండడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. కంకర మీద నడుపుతుంటే వాహనాలు పాడవుతున్నాయి. వెంటనే పనులు ప్రారంభించి రోడ్డు పూర్తి చేయాలి, నోముల లింగస్వామి, కాచారం గ్రామస్తుడు

## నల్లగొండ





## సీఎం రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

*దేవరకొండ, జనవరి 01, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి బుధవారం ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ హైదరా బాదులో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా నియోజక వర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటా యించాలని కోరినట్లు ఒక ప్రకటన ద్వారా తెలిపారు,



## మాజీ ఎమ్మెల్యే చిరుమర్తిని కలిసిన బిఆర్ఎస్ నేతలు


*కట్టంగూర్, జనవరి 1, ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు బుధవారం నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్యని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తిని కలిసిన వారిలో నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పెద్ది బాల నరసింహ గౌడ్ , మల్లారం మాజీ సర్పంచ్ దాసరి సంజయ్, మాజీ ఉపసర్పంచ్ అంతటి శ్రీను, మాజీ వార్డు సభ్యుడు రెడ్డిపల్లి మనోహర్, పోగుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పిటిసి బలరాం పరామర్శ

*కట్టంగూర్, జనవరి 1, ప్రభాతవార్త*



కట్టంగూర్ మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనికి చెందిన గుండు లింగయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో కట్టంగూర్ మాజీ జెడ్పీటీసీ తరాల బలరామ్ లింగయ్య భౌతిక కాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వాట్ ఇస్ జెడ్పిటిసి బలరామ్ వెంట నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, పెద్ది ఫౌండేషన్ చైర్మన్ పెద్ది బాల నరసింహ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ అంతటి శ్రీనివాస్, మాజీ వార్డ్ మెంబర్ రెడ్డిపల్లి మనోహర్, సైదులు, యాదగిరి, కన్నయ్య తదితరులు ఉన్నారు.

## తరలి వెళ్లిన కళాశాలను తిరిగి జిల్లాకు తీసుకురావాలి:
### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్

*బీబీనగర్ జనవరి 1, ప్రభాతవార్త:*

మండలంలోని లక్ష్మీదేవి రెవెన్యూ పరిధిలోని ఉన్నటువంటి మహిళా ఆర్మీ కాలేజీ ని ఇతర జిల్లాకు తరలి వెళ్ళిన దాన్ని తిరిగి జిల్లాకు రప్పించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో లక్ష్మీదేవి గూడెం రెవెన్యూ పరిధిలోని మహిళా ఆర్మీ కాలేజీని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఉన్న మహిళా ఆర్మీ డిగ్రీ కళాశాల భవనంలో రాక్ వుడ్ ఇంటర్నేషనల్ హై స్కూల్ పనులు నిర్వహిస్తున్నట్టు తేలిందన్నారు. జిల్లా ఉన్నతాధికారులు, జిల్లాలోని స్థానిక ఎమ్మెల్యే, మంత్రుల అసమర్థత వల్లే జిల్లాకు చెందిన మహిళా ఆర్మీ డిగ్రీ కళాశాల ఇతర జిల్లాకు తరలి వెళ్ళిందన్నారు. మేధా కాలేజ్ తో 2018లో మహిళా ఆర్మీ కళాశాల కుదుర్చుకున్న రెంట్ అగ్రిమెంటు పీరియడ్ ముగియడంతో రాత్రికి రాత్రే ఘట్కేసర్ పరిధిలోని ప్రిన్స్టన్ కాలేజ్ కి తరలించారని బయటికి చెపుతున్నా ఇందులో ప్రభుత్వ పెద్దల కుట్ర దాగి ఉందని అన్నారు. రెంట్ అగ్రిమెంట్ పీరియడ్ ముగుస్తుండడంతో అప్పుడున్న కాలేజీ ప్రిన్సిపాల్ పాండురంగ శర్మ అన్నంపట్లలోని అగ్రికల్చర్ కాలేజీ బిల్డింగ్ యాజమాని శ్రీనివాసరావు తో మాట్లాడి ఆర్మీ మహిళా కళాశాలను ఇక్కడికి షిఫ్ట్ చేస్తామని తెలిపి మూడేళ్ల నుండి పడవబడి ఉన్న బిల్డింగ్ కు మరమ్మత్తులు చేపట్టాలని గత నాలుగు నెలల క్రితం సూచించడంతో సుమారు 55 లక్షల రూపాయలు వెచ్చించి సదరు కాలేజీ యాజమాన్యం ఖర్చు చేసిందన్నారు. పాండురంగ శర్మ బదిలీపై వెళ్లడంతో రెండు నెలల క్రితం ప్రిన్సిపాల్ గా వచ్చిన నిరూప సోషల్ వెల్ఫేర్ గురుకుల డిపార్ట్మెంట్ జాయింట్ సెక్రెటరీ శారద లు అన్నంపట్ల కాలేజీ బిల్డింగ్ పరిశీలనకు వచ్చి ప్రహరీ గోడ కావాలి ఇంకా ఇతరత్రా పనులు కావాలని చెప్పి తొందర్లో ఈ కాలేజీకి షిఫ్ట్ చేస్తామని చెప్పి రాత్రికి రాత్రే ఘట్కేసర్ పరిధిలోని ప్రిన్స్టన్ కాలేజ్ కి తరలించడం చూస్తుంటే దీని వెనకాల జిల్లా నుండి మహిళా ఆర్మీ కళాశాలను తరలించే కుట్ర దాగిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపి తరలిపోయిన మహిళా ఆర్మీ డిగ్రీ కళాశాలను తిరిగి జిల్లాకు రప్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి అన్నంపట్ల కాలేజ్ కి షిఫ్ట్ చేస్తామన్న బిల్డింగును పరిశీలించాలని కోరారు. హైదరాబాద్ కు దగ్గరలో ఉండి దినదినాభివృద్ధి చెందుతున్న యాదాద్రి భువనగిరి జిల్లాలో మరిన్ని విద్యాసంస్థలు రావాలని, ఉన్నటువంటి విద్యాసంస్థలను కాపాడుకోవాలని అందుకు ప్రభుత్వ పెద్దలు చిత్తశుద్ధితో పని చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, నాయకులు ఒవల్దాస్ సతీష్, శ్రావణ్, శ్రీకాంత్, బాబా తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరి వార్త

## నూతన సంవత్సరం వేడుకలు:

*ఆత్మకూరు(ఎం) జనవరి 01 ప్రభాతవార్త:*

నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ప్రజలు ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం అర్ధరాత్రి నుంచే యువకులు,



చిన్నారులు,మహిళలు, యువతులు కేకులు కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మహిళలు, యువతులు తమ ఇళ్ల ఎదుట అందమైన ముగ్గులు అలంకరించి నూతన సంవత్సరంలో తమ జీవితాలు కలకాలం కళకళలాడాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సర వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై ఎస్.కృష్ణయ్య ఆధ్వర్యంలో పోలీసులు పెట్రోలింగ్ , డ్రింక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకుని మండల వ్యాప్తంగా పలు దేవాలయాలలో ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎలిమినేటి.నగేష్, అనంతరెడ్డి, ఎలిమినేటి.జహంగీర్, పైళ్ళ.గోపాల్ రెడ్డి, మతిన్, లోడి.భాస్కర్, కారుపాటి.యాదగిరి, నరసింహ, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన కూలి రేట్ల జిఓను విడుదల చేయాలని సమ్మె
### హమాలీల సమ్మెతో రేషన్ షాపులకు నిలిచిన బియ్యం సరఫరా

*భువనగిరి రూరల్ జనవరి 01 ప్రభాతవార్త :*

సివిల్ సప్లయి కార్పొరేషన్ లో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు పెంచిన కూలీ రేట్ల జి.ఓను వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ప్రభత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సివిల్ సప్లయి హమాలీస్ యూనియన్ (తి।గిగీది) ఆధ్వర్యంలో జి.ఓ ను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హమాలీలు తమ ఎగుమతి, దిగుమతి పనులను నిలిపివేసి నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా మెదటి రోజు భువనగిరి గోడౌన్ వద్ద హమాలీల సమ్మెకు ఇమ్రాన్ మద్దత్తు తెలిపి మాట్లాడుతూ హమాలీ, స్వీపర్లకు రెండు సంవత్సరాలకు ఒకసారి కూలి రేట్లు పెంచేందుకు గత ప్రభుత్వాలు జీవో విడుదల చేశాయని దాని ప్రకారం జనవరి 2024 సంవత్సరం నుండి రేట్లు పెంచి ఇవ్వాల్సి ఉంది. ఇట్టి విషయమై అక్టోబర్ 4 న సివిల్ సప్లయి కమిషనర్ సమీక్షంలో చర్చలు జరిపగా రేట్లు పెంచుటకు అంగీకరించారు. 3 నెలలు పూర్తి కావస్తున్నప్పటికీ అమలు చేయనందున సమ్మె అనివార్యమైందని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి, ఆలేరు, మోత్కూరు, చౌటుప్పల్ రామన్నపేట గోడౌన్ లలో సుమారు 100 మంది హమాలీలు, స్లీపర్లు పనిచేస్తున్నారని హమాలీల సమ్మెతో రేషన్ బియ్యం గోదాములకే పరిమితం అయ్యాయని, తక్షణమే ప్రభుత్వం స్పందించి జి. ఓ ను విడుదల చేసి కార్మికులకు న్యాయం చేయాలని అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయి హమాలి యూనియన్ భువనగిరి పాయింట్ అధ్యక్షులు గౌరవంతుల శ్రీనివాస్, ముదిగొండ బస్వయ్య, పిన్నం జగన్, ముదుగుల స్వామి, మామిండ్ల సత్యనారాయణ, బొజ్జ గణేష్, చంద్రయ్య, పాండరి, కిష్టయ్య, పరశురాములు, రాజు, స్వామి, నర్సింహా, నరేష్, స్వీపర్లు శాంతమ్మ, అంజమ్మ, శారద, శోభ తదితరులు పాల్గొన్నారు.




## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం.

*మోత్కూర్ జనవరి 1 ప్రభాతవార్త*

మోత్కూర్ మండలం దత్తప్పం గ్రామానికి చెందిన ముక్కెర్ల అంజయ్య మరణించడంతో యాదాద్రి భువనగిరి జిల్లా బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర ఆయిల్ఫేట్ మాజీ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి బుధవారం అంజయ్య పార్థివ దేహానికి పూలదండ వేసి నివాళులర్పించారు వారి కుటుంబాన్ని పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించారు వారి వెంట మాజీ సర్పంచ్ ఎలుగు శోభ సోమయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు బండి వెంకటేష్,ప్రధాన కార్యదర్శి ఎలుగు యాదయ్య, రైతుబంధు కోఆర్డినేటర్ ఎలుగు సత్తయ్య, సీనియర్ నాయకులు గుండు యాదయ్య, దేవసరి రాములు, పనస రాములు, మాజీ కో ఆప్షన్ మెంబర్ అష్రఫ్ జానీ, మాజీ వార్డు మెంబర్లు గనగాని యాదగిరి, ఎలుగు గంగమల్లు, ఉదయ్ కుమార్ రెడ్డి, అంజిరెడ్డి,ఎలుగు మచ్చగిరి, నాయిని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు కిసాన్ సమ్మాన్ పెంపుపై హర్షం
### నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

*భువనగిరి రూరల్ జనవరి 01 ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వం రైతులకు కిసాన్ సమ్మన్ నిధి ద్వారా దేశంలోని రైతులకు 6వేల నుండి10 వేల వరకు పెంచిన సందర్భంగా భువనగిరి బిజెపి పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో బుధవారం పట్టణ కేంద్రంలోని వినాయక చౌరస్తాలో ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి క్షీర అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. .ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలకు (ఆంగ్ల) నూతన సంవత్సర కానుకగా రైతులకు కిసాన్ సామ్మన్ పదివేలకు పెంచడం ద్వారా 9 కోట్ల 75 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని, వ్యవసాయం చేసే ప్రతి రైతు కుటుంబసభ్యులతో కలిసి ఆనందంగా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా,చందుపట్ల వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు పట్నం శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి వై జయంతి, పదరాజు ఉమా శంకర్ రావు,జనగాం నరసింహ చారి, ఉడుత భాస్కర్, మేడి కోటేష్, నరాల శ్రీను, పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణచారి, ఎదగని సంతోష్, పల్లెపటి వెను, కలకొండ రాము, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు బాల శంకర్, దాసరి స్వామి, ఉషా కిరణ్ పాల్గొన్నారు.



## రైతులకు పీఎం సహాయ నిధి పెంచడంపై హర్షం.

*మోత్కూర్ జనవరి 1 ప్రభాతవార్త.*

దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పీఎం సాయనిందికిండా ఇచ్చే 6000 రూపాయలను రైతులకు పదివేల రూపాయలు పెంచడంపై పట్టణ బిజెపి అధ్యక్షులు జిల్లా బిజెపి నాయకులు పోచం సోమయ్య హర్ష వ్యక్తం చేశారు మోత్కూర్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు పీఎం సహాయనిధి పెంచడం ఎంతో ఆనందమని రైతులను గుండెల్లో పెట్టుకొని వారి కోసం అహర్నిశం కృషి చేస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన పొగిడారు రసాయనిక ఎరువులపై భారీగా సబ్సిడీలు సబ్సిడీపై రైతులకు రుణాలు రైతులకు పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం కేంద్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉండటానికి ఆయన గుర్తు చేశారు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇండ్లను నిర్మించుకోవడానికి కేంద్రం నిధులు మంచోడు చేయడానికి ముందుకు వచ్చినందుకు నూతన సంవత్సరం కానుకగా రైతుల పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సమావేశంలోఈ సమావేశంలో జిల్లా నాయకులు ఏనుగుజితేందర్ రెడ్డి చేకూరి మల్లేశంనల్ల మాసిరెడ్డి కొణతం వెంకటరెడ్డి కందుకూరు ప్రకాష్ తీగలశ్రీధర్ గౌడ్ జినుకల దశరథ కందుకూరు ప్రకాష్ నిలిగొండ మత్స్యగిరి వనం అంజయ్యతదితరులు పాల్గొన్నారు

## దళితుల హక్కుల సాధనలో రవి పాత్ర అద్వితీయం

*మిర్యాలగూడ, జనవరి 1 ప్రభాతవార్త*

దళితుల హక్కుల సాధనలో మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి అవిశ్రాంత పోరాటంలో ఆయన పాత్ర అద్వితీయమని సంఘం జాతీయ ఉపాధ్యక్షులు ముండ్లగిరి కాంతయ్య, షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుమాద్గుల శ్రీనివాస్‌లు అన్నారు. బుధవారం తాళ్లపల్లి రవి జన్మదినాన్ని పురస్కరించుకొని అభిమానులు, దళిత సంఘాల ఆధ్వర్యంలో స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్‌కట్ చేసి, గజమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ వివిధ ప్రజా సంఘాలను సమన్వయపరుస్తూ జాతి హక్కుల సాధనలో ప్రజలను చైతన్యం చేస్తూ నిత్యం ప్రజా పోరాటలతో



ప్రజలమధ్య ఉండే రవి ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా జాతీయ అధ్యక్షురాలుగాజుల పున్నమ్మ, రాష్ట్ర ప్రధానకార్యదర్శి బొప్పని నగేష్, మాజీ ఎంపిటిసి బెజ్జం సాయి, ఎర్రమల్ల దినేష్, పెరుమాళ్ల ధనమ్మ,ఏడుకొండలు, పవన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




## అలుగుబెల్లి భాగ్యమ్మ చిత్రపటానికి నివాళులార్పించిన , గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి

*:మాడుగులపల్లి, జనవరి 01 ప్రభాతవార్త*



:మాడుగులపల్లి మండలంలోని చర్ల గూడెం గ్రామానికి చెందిన మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాతృ మూర్తి,అలుగుబెల్లి భాగ్యమ్మ ఇటీవల మరణించగా, విషయం తెలిసిన (బిఆర్ఎస్ ) మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, నల్లగొండ మాజీ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి హాజరై, వారి చిత్ర పటానికి నివాళులర్పించారు, ఈ కార్యక్రమం లో వారివెంట (బి ఆర్ఎస్ ) పార్టీ నాయకులు, బి ఆర్ ఎస్ పార్టీ మాడుగులపల్లి మండల అధ్యక్షులు పాలుట్ల బాబయ్య. వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు మొదలగువారున్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా వాహనదారులు పాటించాలి

## ఆర్టీసిలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు -ట్రాఫిక్ ఎస్ఐ చల్లా శ్రీనివాస్‌యాదవ్

*మిర్యాలగూడ, జనవరి 1 ప్రభాతవార్త*

వాహనదారులు ఖచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ చల్లా శ్రీనివాస్‌యాదవ్ అన్నారు.బుధవారం పట్టణంలోని స్థానిక ఆర్టీసి డిపోలో డిఎం ఆధ్వర్యంలో జనవరి ఒకటి నుండి 31 వరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహించగా ముఖ్యఅతిధిగా ఎస్ఐ హాజరై మాట్లాడుతూ ఆర్టీసి డ్రైవర్లు ప్రయాణీలను గమ్యస్థానాలకుచేర్చడంతో పాటు సురక్షితంగా చేర్చడం కూడా డ్రైవర్ల బాధ్యత అని, వాహనాల కండిషన్‌ను డ్రైవర్ నిరంతరం పర్యవక్షించాలని,ఏ మాత్రం అనుమానం ఉన్నట్లయితే వాహనాలను మెకానిక్‌లతో పరీక్షలు




చేయించాలన్నారు. అనంతరం డిపో మేనేజర్ రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ డ్రైవర్లు పాటించాల్సిన విధి విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి సిఐ భారతిబాయి, యాదగిరి, సూపర్‌వైజర్లు, గ్యారేజ్ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రి ని కలసిన (టీపి సిసి ) జనరల్ సెక్రటరీ కొండేటి మల్లయ్య

*:మాడుగులపల్లి,జనవరి 01 ప్రభాతవార్త*



మాడుగులపల్లి మండలం ధర్మాపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, (టిపిసిసి ) జనరల్ సెక్రటరీ కొండేటి మల్లయ్య, రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజానర్సింహా తోమర్యాద పూర్వకంగాకలసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కొండేటి మల్లయ్య.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రజలతో మమేకమై కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువయ్యేవిదంగా పనిచేయాలని తెలిపారు.

## శ్రీవెంకటేశ్వరుని సన్నిధిన ఘనంగా విష్ణు సహస్రనామ అర్చనలు

*మేళ్లచెరువు జనవరి 1 ప్రభాతవార్త*

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా శ్రీవిష్ణు సహస్రనామపారాయణములు. 17 వ తిరుప్పావై పాశురపఠనములు, పారాయణములు, అమ్మవార్లకు అష్టోత్తర శతనామ కుంకుమార్చనలు, అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, అన్న ప్రసాద వితరణ, పల్లకీ సేవలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. స్థానిక శ్రీరామమందిరంలో, శ్రీనగర్‌కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, రేపూరులో వేంచేసియున్న శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయం లో, కందిబండలో వేంచేసియున్న శ్రీ భూనీళ సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవేణు గోపాలస్వా మి ఆలయంలో ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో



కార్యనిర్వహణ అధికారులు గుజ్జుల కొండారెడ్డి,నాగెళ్ల శంభిరెడ్డి, ఆలయాల అర్చకులు నరగిరినాధుని రంగభట్టరాచార్యులు,తరుణ్‌దత్,సుదర్శనం ప్రసాదాచార్యులు,మోహన కృష్ణమాచార్యులు,కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ,యాత వాకిళ్ల భానుకిరణ్‌శర్మ,నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు,వేదాంతం వరప్రసాదాచార్యులు,తిరునగరు వెంకటకేశవాచార్యులు, శ్రీనివాసాచార్యులు,లక్ష్మీనర్సింహాచార్యులు,జోష్యుల శ్రీరామచంద్రమూర్తి,స్వర్ణ యాజి వెంకటనారాయణ,వామదేవ శివాచార్య,బొర్రా రాజగోపాలంతోపాటు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# 19న జరిగే మాదిగ మహా గర్జన సభ విజయవంతం చేయాలి

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 1 ప్రభాతవార్త*

ఎస్సీలో ఎబిసిడి వర్గీకరణ డిమాండ్ చేస్తూ ఈనెల 19న హైదరాబాద్‌లో జరిగే మాదిగల మహా గర్జన సభను జయప్రదం చేయాలని జాతీయ ఎంఆర్‌పిఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేడి రమణ, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు పడిదల రవికుమార్ మాదిగలు అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ టౌన్ హాల్‌లో మహా సభ విజయవంతం కోరుతూ ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సభను జయప్రదం చేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పుకు అనుకూలంగా తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి నియమించిన కమీషన్ త్వరగా నివేదిక ఇచ్చి ఏబిసిడి వర్గీకరణ కోసం అసె ంబ్లీలో తీర్మానం అమోదింపజేసి మాదిగ ఉపకులాలకు న్యాయం చేయాలని కోరారు. హైదరాబాద్‌లో జరిగే మాదిగ సింహగర్జనకు వేలాదిగా తరలి వచ్చి హక్కులను అమలు చేసుకోవడానికి మాదిగ సోదరులు



ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.జానయ్య మాదిగ,నాయకులు రావూరి విజయభాస్కర్‌మాదిగ,మేళ్లచెరువు ముక్కంటి మాదిగ,మిద్దె వెంకన్న మాదిగ,పిడమర్తి వెంకటనారాయణమాదిగ,రెడపంగు రాములుమాదిగ,కస్తాల రవీందర్ మాదిగ,పిడమర్తి రాజుమాదిగ,ఇతర ఎమ్మార్పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీగణపతి స్వామివారికి ఘనంగా అభిషేకములు, అర్చనలు

*మేళ్లచెరువు జనవరి 1 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఅరకల గణపతి ఆలయంలో, సువర్ణ కాలనీలో వేంచేసియున్న శ్రీవిఘ్నేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీవిజయ గణపతి దేవాలయంలో బుధవారం సందర్భంగా గణపతిస్వామివారికి పంచామృత అభిషేకములు, అనేక అర్చనలు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తి,యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ,స్వర్ణ యాజి వెంకటనారాయణ,వామ దేవ శివాచార్యతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో రోగులకు పాలు, బ్రెడ్ పంపిణీ

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 1 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని ఏరియా ప్రభుత్వ ఆస్పత్రిలో బుధవారం వాసవిక్లబ్ ఆధ్వర్యంలో చీదెళ్ల సుధాకర్ దాతృత్వంతో రోగులకు, బాలింతలకు పాలు, బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ కె.పాపారావు,ఉప్పల రాంనరేష్,వీరవల్లి కొండలు, ఉప్పల వెంకటేశ్వర్లు,తమ్మన సుజాత,తమ్మన నాగేశ్వరరావు,పొలిశెట్టి నర్సింహారావు,ఇతర వాసవిక్లబ్ నాయకులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీ శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో జిల్లా జడ్జ్ ప్రత్యేక పూజలు

*నాగారం జనవరి 1 ప్రభాతవార్త,*

మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో రెండో భద్రాద్రిగా కొలువైన శ్రీ శ్రీ శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయాన్ని బుధవారం సూర్యాపేట జిల్లా జడ్జ్ అపూర్వ రవళి కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు కూరేశ సంతోష్ కుమార్ దేవాలయ కమిటీ సభ్యులు జిల్లా జడ్జీ ని కుటుంబ సభ్యులను శాలువ తో సత్కరించారు. అనంతరం బౌద్ధ క్షేత్రం ను సందర్శించి మ్యూజియంలో భద్రపరిచిన బౌద్ధ సంపదను పరిశీలించారు. ప్రావస్థ శాఖ తవ్వకాల్లో బయల్పడిన బౌద్ధ శిల్పాల యొక్క విశిష్టతను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పురావస్తు శాఖ సిబ్బంది యాకయ్య వీరన్న కార్తీక్ లు ఉన్నారు.






## లక్ష డప్పులు వేల గొంతుకల మండల నూతన కమిటీ ఎన్నిక

*తుంగతుర్తి. జనవరి 1. ప్రభాతవార్త*

లక్ష డప్పులు వేల గొంతుకల మండల నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా గుడిపాటి కోటేష్ ఉపాధ్యక్షులుగా జాజుగల రమేష్ ప్రధాన కార్యదర్శిగా బొంకురి మధుసూదన్ సహాయ కార్యదర్శిగా చింతకుంట్ల లోకేష్ కోశాధికారిగా పోలేపాక రవి సంయుక్త కార్యదర్శిగా మలికంటి సురేష్ సభ్యులుగా వెంపటి నరేష్ గడ్డం ఉమా బొంకూరి నరేష్ గుడిపాటి కిరణ్ పోలేపాక రాము లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి చిప్పలపల్లి మల్లేష్ మాట్లాడుతూ ఫిబ్రవరి మూడవ తేదీన జరిగే లక్ష డప్పులు వేల గొంతుకల మహాసభ కు మాదిగ బిడ్డలు ప్రతి ఒక్కరూ ఇంటికి ఒక డప్పు తోటి తరలిరావాలని మన బిడ్డల భవిష్యత్తు కోసం ఎస్సీ వర్గీకరణ సాధించుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని అన్నారు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి



3న హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు వేల గొంతుకల కార్యక్రమానికి మాదిగలు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు అనంతరం గుడిపాటి కోటేష్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు

## నూతన సంవత్సర వేడుకలు

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*



స్థానిక ఖాసీంపేట 4వ వార్డు సూర్యాపేట బేతెస్థ ప్రార్థన మందిరం నందు బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్ కరుణ శ్రీ (హెప్సిబా ) ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర ఆరాధనా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్, అరటి పండ్లు పంచిపెట్టినారు. ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ ప్రజలందరికి, భక్తులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యేసు క్రీస్తు ఆశీస్సులతో 2025 లో సుఖసంతోషాలతో, ఉండాలని భక్తులను దీవించారు. ఈ కార్యక్రమం లో మీసాల తీతు, శీలం రామన్న ,యడవెల్లి యేసుపాదం, ఆదిమాళ్ళ బాబు, మామిడి వెంకన్న, మామిడి కిరణ్, రామకృష్ణ, సుధాకర్, వెంకన్న, చందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా నూతన సంవత్సర వేడుకలు

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*



ఏలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో 31st వేడుకలు జరిగినట్లు ఎస్పి సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. సూర్యాపేట జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర వేడుకల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ప్రజల భద్రత కొరకు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు ముందస్తుగా జిల్లా పోలీస్ యంత్రాంగం జిల్లా ప్రజలు ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించుకునేల కట్టుదిట్టమైన భద్రత పరమైయాన చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. జిల్లావ్యాప్తంగా ప్రతిష్టమైన పోలీసు భద్రతను ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిసెంబర్ 31 రాత్రి బందోబస్తు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలను యువతను ముందస్తుగా అప్రమత్తం చేసి ప్రమాద రహిత వేడుకలను కోవాలని పెద్దలు తల్లిదండ్రులు అందరితో కలిసి సంతోషంగా ఇండ్లలో ఉత్సవాలు నిర్వహించుకోవాలని అవగాహన కల్పిస్తూ చర్యలు తీసుకున్నారు. దీరి లు, బాణాసంచా, త్రిబుల్ రైడింగ్, బైక్ రేసింగ్ లు, బహిరంగ మధ్యపానం, రోడ్లపై కేక్ కటింగ్ లు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం వల్లనే జిల్లాలో ఎలాంటి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు. జిల్లా వ్యాప్తంగా పోలీసులు అర్ధరాత్రి దాటే వరకు విస్తృతంగా ఎన్ఫోర్స్మెంట్ నిర్వహించారు. పోలీసు వారు చూసినలు ప్రభుత్వ నిబంధనను ఉల్లంఘించి వాహనాలు నడుపుతున్న వారిపై డిశంబర్ 31 రాత్రి సుమారు 800 లకు పైగా మోటార్ ట్రాన్స్పోర్ట్ చట్టం ఉల్లంఘనల కింద కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. తాగి వాహనాలు నడుపుతున్న 200 మందిపై కేసు నమోదు చేయడం జరిగింది. అమర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడుపుతున్న 89 వాహనాలపై కేసులు చేయడం జరిగిందన్నారు. ఉత్సవం, వేడుకలు ఏవైనా ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా సంతోషంగా జరుపుకోవాలని ప్రమాదాలకు దూరంగా ఉండాలని అధికారులు సూచించారు.

## డైరీ ఆవిష్కరన

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*



నూతన సంవత్సర సందర్భంగా పబ్లిక్ క్లబ్ లో పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనా రెడ్డి 2025 నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పబ్లిక్ క్లబ్ ను ఫ్యామిలీ క్లబ్ గా మారుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ క్లబ్ సహాయ కార్యదర్శి బొల్లెద్దు దశరథ కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు శనగాని రాంబాబు పోలబోయిన నరసయ్య యాదవ్ నిమ్మల వెంకటేశ్వర్లు, రాచకొండ శ్రీనివాస్ ,గవ్వ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి బ్రదర్స్ ని మర్యాదపూర్వం కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

*నాగారం జనవరి 01ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మరియు సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మరియు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని బుధవారం నాగారం మండల పరిధిలోని పసునూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బిక్కి శ్రీను నల్లగొండలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ

*తిరుమలగిరి డిసవ్ జనవరి 1 ప్రభాతవార్త.*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తిరుమలగిరి మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం పట్టణ కేంద్రంలో ఆ సంఘ నూతన సంవత్సర డైరీ క్యాలెండర్లు ఆవిష్కరించారు. నూతనంగా నిర్మించబడుతున్న సంఘ భవనానికి భవన నిర్మాణ కమిటీ ముఖ్య సలహాదారులు సంకేపల్లి విఠల్ రెడ్డి 2,12,116 అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు మందడి పద్మా రెడ్డి, సారంగుల నర్సయ్య, ప్రధాన కార్యదర్శి బన్వరి నర్సయ్య, కోశాధికారి పందిరి సత్యనారాయణ, వంగాల నర్సయ్య, సంకేపల్లి జయపాల్ రెడ్డి, సత్తిరెడ్డి, కుమారస్వామి, రాంరెడ్డి, అమృతా రెడ్డి, తోట నారాయణ, శ్రీరాములు, రాములు, విజయేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*తుంగతుర్తి. జనవరి1. తర్వాత వార్త*

మండల కేంద్రానికి చెందిన వీరబోయిన శ్రీను ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు అందరూ కలిసి 11116 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో గుండ గాని ఉపేందర్. కారంపూడి మధు. కోదాటి విక్రం రావు. బత్తుల యుగంధర్. మట్టిపల్లి శ్రీను. మదికుంట్ల రవి తదితరులు పాల్గొన్నారు



## వర్తక సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

*తుంగతుర్తి. జనవరి 1. ప్రభాతవార్త*

మండల కేంద్రంలో నూతన సంవత్సర వేడుకలను వర్తక సంఘం ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ తల్లి విగ్రహం వద్దఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో వర్తక సంఘం సభ్యులు బండారు దయాకర్. ఓరుగంటి శ్రీనివాస్. ఓరిగంటి అశోక్. ఎనగందుల సంజీవ. పెండ్యం శశి. ఓరుగంటి సుభాష్. కారంపూడి మధు. కోట రఘు. ఉమేష్. రామ్మూర్తి. అంబటి రాములు పాల్గొన్నారు



## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

*ఆలేరు, జనవరి 1 ప్రభాతవార్త*

ఆలేరు బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి బుధవారం పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు పూజారి కుమార స్వామి గౌడ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పీఎం కిసాన్ నిధి యువజన పథకం ద్వారా ఏడాదికి 6000 రూపాయలను ప్రస్తుతం పదివేల రూపాయలుగా పెంచినందుకు గాను పేద ప్రజల కోసం రెండు కోట్ల ఇళ్లను మంజూరు చేయడానికి హర్షిస్తూ మోడీ పాలాభిషేకం నిర్వహించినట్టు తెలిపారు ప్రధానమంత్రి పేద ప్రజల కోసం దేశంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత మోడీదే అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి ఏడాది కాలం గడిచిపోతున్న ఇప్పటివరకు ఒక్క హామీ అమలు పరచలేదని అన్నారు కనీసం పేద ప్రజలకు రేషన్ కార్డులు



ఇప్పటివరకు అందించకపోవడంతో నిరుపేదలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బియ్యం అందక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే బిజెపి తోటే సాధ్యమని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నంద గంగేష్, ఓబీసీ జిల్లా కార్యదర్శి కమిటీ కారి కృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి బందెల సుభాష్, జిల్లా కార్యవర్గ సభ్యులు భోగ శ్రీనివాస్, పూల హనుమంతు, పట్టణ ప్రధాన కార్యదర్శి రాజు, అర్చన,తదితరులు పాల్గొన్నారు




## రేట్ల ఒప్పంద జీవోను వెంటనే విడుదల చేయాలి

*ఆలేరు, జనవరి 1 ప్రభాతవార్త*



రెట్ల ఒప్పంద జీవోను వెంటనే విడుదల చేయాలని ఆలేరు సివిల్ సప్లై అమాలి యూనియన్ జిల్లా అధ్యక్షుడు పల్లె శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని సివిల్ సప్లై గోదాం వద్ద ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ క్వింటాలకు 26 రూపాయల నుండి 29 రూపాయలు పెరిగిన రేట్లు జనవరి 1 24 నుండి అమలు చేస్తూ ఏరియాస్ తో కలిపి చెల్లించాలని, హమాలీ కార్మికులకు స్వీపర్లకు 10 లక్షల జీవిత బీమా సౌకర్యం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొరటూరు శ్రీనివాస్, పల్లె వెంకటేష్, గజరాజు సంపత్, బంద్రు సంపత్, చంద్రయ్య, రమేష్, రాయపురం మహేష్, ,తదితరులు పాల్గొన్నారు

## శబరియాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

*యాదగిరిగుట్ట, జనవరి 1, ప్రభాత వార్త :*



యాదగిరిగుట్ట పట్టణ కేంద్రానికి చెందిన శ్రీ అయ్యప్ప స్వాములు బుధవారం లోటస్ టెంపుల్ లో పెండెం శ్రీనివాస్ గురు స్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకొని శబరి యాత్రకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు దొమ్మాట భాస్కర్, నవీన్ ,ఉదయ్ నామాల రాజు, దార నవీన్, రాజేష్ కుమార్, వెంకటేష్ ,శశిధర్, గురునాథ్, మేస్త్రి వెంకటేష్, శ్రీనాథ్, సాయి, బదుగు మల్లేష్ ,సుంకి శివ దితరులు పాల్గొన్నారు.

## మంత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విఫ్ బీర్ల అయిలయ్య

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*





2025 నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట రెడ్డి, బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్,శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలతో సన్మానించి యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

## ప్రభుత్వ విప్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ కమిటీ చైర్మన్

*తుర్కపల్లి, జనవరి 1 ప్రభాతవార్త*



హైదరాబాద్ లోని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నివాసంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి బుధవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు ధనావత్ భాస్కర్ నాయక్, మండల ఉపాధ్యక్షుడు రాజారాం, నాయకులు గడ్డమీది నిఖిల్ గౌడ్, మోహన్ బాబు నాయక్ పాల్గొన్నారు

## యాచకులు దుప్పట్ల పంపిణీ

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



ప్రస్తుతం చలి అధికంగా ఉండటం వలన పలువురు చలికి తట్టుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో చలించిన విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ కార్యకర్తలు మంగళవారం రాత్రి దాదాపు 30 మంది దుప్పట్లను యాదగిరిగుట్టలోని యాచకులకు పంపిణీ చేశారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సింహ ద్వారం దగ్గర, ఆర్టీసీ బస్టాండ్ దగ్గర, పలు ప్రాంతాలలో ఉన్న అనాధలకు, యాచకులకు దుప్పట్లను పంపిణీ చేశారు.

## 100 శాతం ఉత్తీర్ణతకై పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

*కొత్తగూడ జనవరి 1 ప్రభాతవార్త :*

ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతిరోజు జడ్.పి.హెచ్.ఎస్. పోగుల్లపల్లి లో 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఉదయం 8 గంటల నుండి 9 గంటల వరకు మరియు సాయంకాలం 4.15గం .నుండి 5.15 గం.వరకు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మంగళవారం పదవ తరగతి విద్యార్థుల అల్పాహారం కొరకు బోళ్ళ సునీల్ తండ్రి ఎల్లయ్య బిఎస్ఎఫ్ సోల్జర్ 20 రోజులకు సరిపడా అల్పాహారం ఇవ్వడ జరిగిందని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సిహెచ్. విష్ణువర్ధన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా తను చదువుకున్న పాఠశాల విద్యార్థులకు 20 రోజులకు సరిపడా అల్పాహారం అందజేయడం చాలా సంతోషం కలిగించిందని తెలియజేశారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని మరికొంతమంది దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు మరియు పాఠశాలకు విరాళాలను అందించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. అల్పహార దాత బోలో సునీల్ మాట్లాడుతూ ఈ పాఠశాల నాకు క్రమశిక్షణ, విద్యాబుద్ధులు నేర్పడం ద్వారా మాత్రమే నేను ఈరోజు దేశానికి సేవ చేసే ఉద్యోగంలో ఉన్నారని తెలియజేశారు. తనలాగే విద్యార్థులు క్రమశిక్షణతో మంచి విద్యాబుద్ధులు నేర్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నెల్లూట్ల .భాస్కర్, ఏన్ .సుమన్, డి సుధాకర్, ఎం రాజ్ కుమార్ ,నరసయ్య, ఓ సాంబయ్య,ఎం. రాంబాబు , జుమ్మేలాల్, ఎం సూరయ్య, బి .శ్రీలత వి .మదన్మోహన్ వి.మాధవి మరియు పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ను కలిసిన సోషల్ మీడియా కన్వీనర్లు

*ఆలేరు, జనవరి1 ప్రభాతవార్త*



ఆలేరు మున్సిపాలిటీ ఎనిమిదో వార్డు భరత్ నగర్ కాలనీకి చెందిన భీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ కటకం బాలరాజు, కో కన్వీనర్ ప్రశాంత్ లు బుధవారం తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావును మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ ను కలవడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు

## మహిళలకు స్ఫూర్తి ఆరుట్ల కమలాదేవి

*ఆలేరు జనవరి 1 ప్రభాతవార్త*



రాజకీయంగా మహిళలకు స్ఫూర్తి ఆరుట్ల కమలాదేవి అని సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు. ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో 24వ వర్ధంతి వేడుకలు పురస్కరించుకొని, బుధవారం వారి చిత్రపటానికి పూలమాల వేసిన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు ఆరుట్ల కమలాదేవి అని ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో శాసనసభలో తొలి మహిళ ప్రతిపక్ష నాయకురాలుగా మూడు పర్యాయాలుగా ప్రజల చేత ఎన్నికై మహిళలకు నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, రాజయ్య,కళ్లెం కృష్ణ, పరుశరాములు, అంజయ్య,మాజి సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి, మాధవరెడ్డి, ఆరె మల్లేశం, మామిడాల నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లాసంగా ఉత్సాహంగా నూతన సంవత్సర సంబరాలు

*నేరేడుచర్ల జనవరి 1 ప్రభాతవార్త*

నేరేడుచర్ల పట్టణము మండలంలో నూతన సంవత్సర సంబరాలను అత్యంత ఉత్సాహంగా ఉల్లాసంగా జరుపుకున్నారు. వయసుతో సంబంధం లేకుండా కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల వారు నూతన సంవత్సరవేడుకలనుజరుపుకున్నారు మహిళలు గృహాల ముందు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ రంగవల్లులు వేశారు. యువకులు స్నేహితులతోవిందులుజరుపుకున్నారు. రాత్రి 12 గంటలకు నూతన సంవత్సర ప్రారంభ సమయంలో ఒకరినొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అందుబాటులో లేని మిత్రులకు బంధువులకు వాట్సప్ మెసేజ్ ల ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. యువతి యువకులు తమ వీధుల్లో ఉన్న స్నేహితులను బంధువులకు కలిసి నూతన సంవత్సర



శుభాకాంక్షలు తెలిపారు వైన్స్ షాపులు. మిఠాయిల దుకాణాలు. ముగ్గులకు వేసేరంగుల దుకాణాలు ప్రజలతో సందడిగా కనిపించాయి. స్థానిక అన్ని ఆలయాల్లో నూతన సంవత్సర ప్రారంభ సందర్భంగా పూజలు చేయడంతో ఆలయాలు కోలాహాలంగా కనిపించాయి. ఆయా ఆలయ కమిటీలు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

*హుజూర్నగర్ టౌన్, జనవరి 1, ప్రభాత వార్త :*

హుజూర్ నగర్ పట్టణంలోని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం హుజూర్ నగర్లో ఆవిష్కరించారు. తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గొట్టే నాగరాజు యాదవ్ మాట్లాడుతూ నవ సమాజ నిర్మాతలైన ప్రైవేట్ టీచర్ల లో అనేకమంది ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని అలాంటి అర్హులైన ప్రైవేట్ టీచర్లకు స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు,స్థలం లేని వారికి ఫణిగిరి రామస్వామి గుట్ట వద్ద ఉన్న సింగిల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని కోరారు , అ ప్రభుత్వం ఇచ్చే పథకాలలో ప్రైవేట్ టీచర్లకు



అవకాశం కల్పించాలన్నారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గొట్టే నాగరాజు యాదవ్,నియోజ క వర్గ అధ్యక్షులు చికాకోళ్ల శ్రీనివాసచారి, నాయకులు ఆత్మకూరి విజయ్ కుమార్, నాగేంద్రబాబు లు పాల్గొన్నారు

## మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

*నేరేడుచర్ల జనవరి 1 ప్రభాతవార్త*

నేరేడుచర్ల లో మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు కోరారు.బుధవారం ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం లో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. పర్మినెంట్ చేసేంతవరకు కార్మికులందరికీ కనీస వేతనాలు 26 వేల రూపాయలు అమలు చేయాలన్నారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల జీతాలు పెంచాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయించి కార్మికులకు నేరుగా ప్రభుత్వమే వేతనాలు ఇవ్వాలన్నారు. కార్మికులు విధి నిర్వహణలో మరణిస్తే 25 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేసియా ఇవ్వాలన్నారు. దహన సంస్కారాల ఖర్చులకోసం 30 వేల రూపాయలు మంజూరు చేయాలన్నారు. మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న



కార్మికులందరికీ ఈఎస్ఐ , ఈపీఎఫ్,అమలు చేయాలని కోరారు. పెరుగుతున్న జనాభాకు కనుగుణంగా కార్మికులను అన్ని విభాగాల్లో పెంచాలన్నారు. డిమాండ్స్,ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను సిపిఐ జిల్లా సమితి సభ్యుడు అమరారపు పున్నయ్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు కొమ్రరాజు వెంకట్, నూతన గంటి నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు

## గోదాదేవి కళ్యాణానికి మంత్రికి ఆహ్వానం

*హుజూర్ నగర్ రూరల్, జనవరి01, ప్రభాతవార్త:*

మండలంలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ శాల్మలీకంద ఆదివరాహలక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవములకు హాజరు కావాలని ఆలయ దర్మకర్తల మండలి సభ్యులు రాష్ట్ర పౌరసరఫరాల , నీటి పారుదలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ని బుధవారం ఆహ్వానించారు.ఈ మేరకు మంత్రి ఉత్తమ్ కు క్యాంప్ కార్యాలయం లో కరపత్రాన్ని అందజేశారు. ఈ నెల13 న జరగనున్న శ్రీ గోదావేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనాలని కోరారు . ఈ సందర్భంగా మంత్రి క్యాంపు కార్యాలయములో నూతన సంవత్సరం సంధర్భంగా ఆలయ అర్చకులు వేదఆశీర్వచనాలను అందించి,



తులసిమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమములో ఆలయ ఛైర్మన్ యరగాని గురవయ్యగౌడ్ ,ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్ , మేరిగ కవిత, వేముల నరసింహారావు ,కోలా కృష్ణ ప్రసాద్, పెనుబల్లి హనుమంత రావు, శ్రీనివాసాచార్యులు. యరగాని నాగన్న గౌడ్. దేశ్ ముఖ్ అరుణ్ కుమార్. ఈఓ లక్ష్మణ్ రావు సిబ్బంది కిరణ్ గౌడ్ పాల్గొన్నారు

## సిపిఎం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

*హుజూర్ నగర్ టౌన్ జనవరి 1, ప్రభాత వార్త :*

సంగారెడ్డి జిల్లాలో జనవరి 25 నుండి 28 వరకు జరిగే సిపిఎం 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. బుధవారం పట్టణ కమిటీ సమావేశం దుగ్గి వేణు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మహాసభ కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిపిఎం నిరంతరం ప్రజా కార్మిక సమస్యలపై రాజి లేని పోరాటాలు సాగిస్తుందన్నారు.తెలంగాణ ఏర్పడి దశాబ్దాకాలం ముగిసిన ప్రజా సమస్యలు పరిష్కారం కా లేదన్నారు .ఇండ్లు,ఇండ్ల స్థలాల కోసం ప్రజల పక్షాన నిలిచి పోరాటం లో ముందు ఉంటామన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్రంలో మోడీ ప్రజలపై నిత్యవసర వస్తువుల ధరలు మోపుతూ కార్పొరేట్ సంస్థలకు ఉపయోగపడే రీతిగా పాలన సాగిస్తున్నారన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలని చూడడమే కాక అంబేద్కర్ వంటి మహానీయునిపై అనుచిత వ్యాఖ్యలు చేసే స్థాయికి బిజెపి మంత్రులు దిగజారని ఎద్దేవా చేశారు.ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు,పట్టణ కమిటీ సభ్యులు శీలం శ్రీను, తుమ్మ కొమ్మ యోనా రేపాకుల మురళి, చిన్నం వీరమల్లు,ఇందిరాల త్రివేణి,పాశం వెంకటనారా యణ,నకినబోయిన శంబ య్య,గణపవరపు శీను,శీలం వెంకన్న,మీసాల వీరబా బు,ముసిని శంబయ్య,పంగా వెంకటి, ఇంటి తిరపయ్య, వెంకటేశ్వర్ నాయక్,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.






## సిపిఎం పార్టీ నాల్గవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి.

*నేరేడుచర్ల జనవరి 1 ప్రభాతవార్త*




ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డిలో జరిగే సిపిఎం పార్టీ రాష్ట్ర నాలుగ వ మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు పాతూరి శ్రీనివాసరావు కోరారు. బుధవారంనేరేడుచర్లమండలం దిర్శంచర్ల గ్రామంలో సిపిఎం రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలనిఆ పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రధాన వీధులలో గోడ రాతలు, తోరణాలతో అలంకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని యుద్ధ ప్రతిపాదికన రైతుబంధు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దోరేపల్లి వెంకటేశ్వర్లు, కాసాని వెంకన్న, నన్నెపంగ సైదులు, గురవయ్య మిరియాల శ్రీను, సట్టు కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం.

*మఠంపల్లి. జనవరి 01 ప్రభాతవార్త:*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు బుధవారంశాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## యువత స్వశక్తితో ఎదగాలి

*మఠంపల్లి జనవరి 01 ప్రభాతవార్త:*

యువత స్వశక్తితో ఎదిగినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని హుజూర్నగర్ సి ఐ జి చరమందరాజు అన్నారు బుధవారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కార్తికేయ ట్రావెల్స్ ను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వశక్తితో ఎదిగేందుకు సమాజంలో ఎన్నో మార్గాలు ఉన్నాయని తను ఎదుగుతూ నలుగురికి జీవనోపాధి కల్పించే అవకాశం ఉంటుందని అన్నారు యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకునేందుకు మంచి మార్గాలను అన్వేషించి ఆ దిశగా అడుగులు వేసినప్పుడే సమాజం తగిన గౌరవం ఇస్తుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ దూరి కిషోర్ రెడ్డి తవిడ బోయిన నాగేశ్వరరావు కొత్తపల్లి శౌరి తదితరులు పాల్గొన్నారు



# అయ్యప్ప స్వామి ఆలయంలో కొనసాగుతున్న నిత్య అన్నదానాలు

చౌటుప్పల్, జనవరి 1 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధవారం గుండెబోయిన వెంకటేశం గురుస్వామి-లావణ్య, నిమ్మల నరసింహా-అండాలు దంపతులు సంయుక్తంగా అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా గురుస్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి గురుస్వామి, ఆలయ ఉపాధ్యక్షులు తుర్పాటి శంకర్, ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు, గురుస్వాములు దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, అంతటి రాము, అలుగుబెల్లి అనిల్‌కుమార్, సుక్క సుదర్శన్, పెద్దగోని రమేష్‌గౌడ్, కుంటల శశికాంత్, బోరెం రాజశేఖర్‌రెడ్డి, బొడ్డు రాజేందర్‌రెడ్డి, గుండెబోయిన అంజయ్య, పాశం కృష్ణ, కొలను స్వామిదాసు,



గంట నాగరాజు, పాశం సాయికిరణ్, కొలికిపోగు కిరణ్, తూర్పాటి వెంకటేశం, ప్రసాదం అనిల్, చెరుకుపల్లి వేణుమాధవ్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, సుక్క రాంచరణ్, తూర్పాటి గోపీచందర్ తదితరులున్నారు.

# హమాలీ కార్మికుల రేట్ల ఒప్పంద జిఓను వెంటనే విడుదల చేయాలి

చౌటుప్పల్, జనవరి 1 ప్రభాతవార్త

సివిల్ సప్లై కార్మికుల పెంచిన రేట్ల జిఓను వెంటనే విడుదల చేయాలని సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో గల సివిల్ సప్లై గోదాం ముందు సివిల్ సప్లై హమాలీ కార్మికులు చేపట్టిన నిరవదిక దీక్షా శిబిరాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. నిరవదిన సమ్మెకు సిపిఐ, ఏఐటియుసి నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఆగస్టు నెలలో సివిల్ సప్లై హమాలీలు రాష్ట్ర కమిషనర్‌తో కుదుర్చుకున్న రేట్ల ఒప్పంద జిఓను విడుదల చేయడంలో జాప్యం చేస్తున్నారని, తక్షణం జిఓను విడుదల చేయాలని, అదే విధంగా క్వింటాకు రూ.26 నుంచి రూ.29 పెరిగిన ధరలను 2024 నుంచి అమలు చేస్తూ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికులకు, స్వీపర్లకు రూ.10 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని, ప్రతి ఏడాది బోనస్ ప్రకటించాలని, ప్రతి హమాలీ కార్మికుని కుటుంబానికి డబుల్ బెడ్ రూం ఇల్లు మంజూరు




చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకర్, సివిల్ సప్లై హమాలీ కార్మికులు పాపగల్ల శంకరయ్య, బోదుల యాదయ్య, కె.సైదులు, ఆరుట్ల నరేష్, ఇరిగి సంజీవ, కొరగోని ఈశ్వర్, బోదుల లింగస్వామి, కెమల్లయ్య, కొరగోని శ్రీకాంత్, పాపగల్ల లింగస్వామి, కె.నర్సింహా, కాసోజు వెంకటయ్య, స్వామి, ఎ.బాబు, శంకరయ్య తదితరులున్నారు.

# డ్రోన్‌తో పిచికారీ ..రైతులకు ఉపకారి

**...తక్కువ సమయంలో పొలాల్లో పురుగులమందు స్ప్రే**

**..రూ.500 ఖర్చుతో 5నిముషాల్లోనే ఎకరం మేర పిచికారీ**

**...రైతులకు సమయం,పెట్టుబడి ఖర్చు ఆదా**

మోతె,జనవరి1,ప్రభాతవార్త:



అందివస్తున్న ఆధునిక సాంకేతికత అన్నదాతకు ఆసరా అవుతుంది.సినిమా చిత్రీకరణకు ,ఫోటోగ్రఫీని కొత్త పుంతలు తొక్కించిన డ్రోన్ ఇప్పుడు సాగులోనూ సాయపడుతోంది.వ్యవసాయంలో అత్యంత ప్రమాదకరమైన పనిగా చెప్పుకొని పురుగుమందుల పిచికారీని తన తన రెక్కలపై ఎత్తుకుంటుంది.రైతన్నకు ఖర్చుతోపాటు కూలీల తిప్పలు తప్పిస్తున్నది.రైతులు డ్రోన్‌తో పురుగుల మందును పిచికారీ చేయిస్తూ కొంత వెసలుబాటు పొందుతున్నారుఐదు నిముషాల్లో ఎకరం పంటపై పిచికారీ:ఏ పంటకైనా ఇద్దరు వ్యక్తులు రోజంతా స్ప్రే చేస్తే మూడు,నాలుగు ఎకరాలకు మించి మదు కొట్టలేరు.అదే డ్రోన్‌తో రోజూ వంద ఎకరాల్లో పిచికారీ చేయవచ్చు.డ్రోన్‌తో 5 నిముషాల్లో ఎకరం పొలాన్ని ఒకే వ్యక్తి పిచికారీ చేసుకోవచ్చు.గడ్డి మందు ,పంటపై మందు పిచికారీకి రైతులు డ్రోన్ వినియోగంపై ఇప్పుడిప్పుడే దృష్టి పెడుతున్నారు.దీంతో రైతులకు కూలీ ఖర్చు తగ్గి సమయం కూడా ఆదా అవుతుంది.అదీగాక మనిషితో పోలిస్తే డ్రోన్‌తో పిచికారీ చేస్తే మొక్క మొత్తం వేళ్లవరకు తడిసి పురుగు చనిపోయే ఆస్కారం ఉంది.అలాగే డ్రోన్ ఫ్యాన్ గాలి ధాటికి పైరుపై ఉండే పురుగులు సైతం పడిపోయే అవకాశం ఉంది.రైతు పొలంలో అడుగు పెట్టకుండానే గాలిలోనే డ్రోన్‌తో మందు పిచికారీ చేసే అవకాశం ఉంది.రసాయన మందు అవసరమున్న మేరకు నీటిని సిద్దంగా ఉంచితే మిగతా పని డ్రోన్ ఆపరేటర్ చూసుకుంటాడు.మోతె,రాఘవపురం,నామవరం,హుస్సే నాబాద్,రాంపురం తండ,సిరికొండ,బిక్యతండా,తదితర గ్రామాలకు చెందిన రైతులు ఎక్కువగా పత్తి,కంది,వరి పంటలపై పిచికారికి మొగ్గు చూపుతున్నారు.

కూలీల కొరత అధిగమించవచ్చు: ఇండ్ల శ్రీనివాస్,రైతు గ్రామం మోతె:

పంటలపై రసాయనాల పిచికారికి కూలీల కొరత ఎక్కువ కావడంతో సకాంలో క్రిమిసంహా రకాలు ,రసాయనాలు నీటిలో కరిగే పోషకాలు పంటలకు అంది ంచలేకపోతున్నాం. తక్కువ నీటి వినియోగంతో ఎక్కు విస్తీర్ణంతో పిచికారీ చేయడంతో తక్కువ కూలీ లతో పని చేసుకోవచ్చు.పిచికారి చేసే సమయంలో గాలివాటంకు మందులు కళ్లలో పడుతూ అనారోగ్యాలకు గురయ్యేవాళ్లం.ఈ డ్రోన్ సహాయంతో నేడు ఆ తిప్పలు తప్పాయి.

డ్రోన్ ఖర్చు రూ.6 లక్షలు: అల్దసు యల్లయ్య, గ్రామం మోతె:డ్రోన్ కొనేందుకు 6 లక్షల రూపాయలు ఖర్చు అయ్యింది.గంటకు 6 ఎకరాలకు పైగా పిచికారీ చేసే అవకాశం ఉంది.ఈ డ్రోన్ 12 లీటర్ల పిచికారి మందు సామర్థ్యం కలిగి ఉంటుంది.ఎకరానికి రైతుకు కేవలం 500 రూపాయలు మాత్రమే ఖర్చు అవుతుంది. రైతులకు సమయం,పెట్టుబడి ఖర్చు ఆదా అవుతుంది.

# పెయింటింగ్ వర్కర్స్‌కు బీమా సౌకర్యం పెంచాలి

మోతె,జనవరి1,ప్రభాతవార్త:

మోతె పెయింటింగ్ వర్కర్స్‌కు ప్రభుత్వం బీమా సౌకర్యం పెంచి, ద్విచక్రవాహనం సదుపాయం కల్పించాలని సిఐటియు మండల కన్వీనర్ దోసపాటి శ్రీనివాస్ అన్నారు.బుదవారం మండల కేంద్రంలో జరిగిన పెయింటర్స్ వర్కర్స్ మండల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఎత్తైన భవనాలకు రంగులు వేస్తూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పని చేస్తున్న పెయింటర్స్ వర్కర్స్‌కు ప్రభుత్వం అండగా ఉండి ఆదుకోవాలని ,నిరుపేద పెయింటర్స్‌కు ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు.సంఘం గౌరవ అధ్యక్షులుగా దోసపాటి శ్రీనివాస్, అధ్యక్షులుగా వాస లక్ష్మయ్య,ఉపాధ్యక్షులుగా నవిలే రవి,కోశాధికారిగా తలారి ప్రసాద్,కార్యదర్శిగా కొండ లక్ష్మణ్,సహాయ కార్యదర్శిగా దగ్గుల లింగయ్య,సభ్యులుగా లచ్చుమల్ల నాగరాజు,కటారి వినోద్,గంట రాంబాబు,గంట లక్ష్మణ్,అనంతుల నరేష్,తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.






# మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 1 ప్రభాతవార్త



2025 నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా బుధవారం మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డిని సూర్యాపేటలో ఆయన క్యాంప్‌కార్యాలయంలో కలిసి హుజూర్‌నగర్‌కు చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు పూలబొకేలు, శాలువాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై స్థానికంగా ఉద్యమించాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ నిర్ణయించిన అభ్యర్థులను గెలిపించేందుకు ఐక్యంగా కలిసి కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగిందని, తిరిగి త్వరలో రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు హుజూర్‌నగర్ ప్రాంతంలో నిర్వహించిన పార్టీ కార్యక్రమాలు బాగునా న్నయని నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి కొప్పుల సైదిరెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు,నాయకులు కెఎల్ఎన్.రెడ్డి,బెల్లంకొండ అమర్‌గౌడ్, వీరమళ్ల సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మకుమారిస్ మెడిటేషన్ సెంటర్‌లో క్యాలెండర్ ఆవిష్కరణ

చౌటుప్పల్, జనవరి 1 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని బిసి కాలనీలోని బ్రహ్మకుమారీస్ మెడిటేషన్ సెంటర్‌లో విలువలతో కూడిన నూతన సం.ర క్యాలెండర్, డైరీలను స్వర్ణలత బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, సూర్యనారాయణ, ముత్యాలు, లక్ష్మీపతి, అరవింద్, యాదగిరి, కృష్ణవేణి, శ్రీనివాస్ తదితరులున్నారు.

# బిసి డిక్లరేషన్‌ను అమలు చేయాలి

చౌటుప్పల్, జనవరి 1 ప్రభాతవార్త

గత ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డిలో ప్రకటించిన బిసి డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని పలువురు బిసి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పిలుపు మేరకు బిసిలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 3న హైద్రాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద చేపట్టిన మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ రూపొందించిన వాల్ పోస్టర్లను బుధవారం వ్యవసాయ మార్టెక్ యార్డులో ఆవిష్కరించారు. అధిక సంఖ్యలో బిసిలు తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు చిన్నం బాలరాజు, ముప్పిడి శ్రీనివాస్‌గౌడ్, సిద్దగోని శ్రీనివాస్‌గౌడ్, సుర్వి యాదయ్యగౌడ్, లింగస్వామి, వినోద్, కారింగ రాములు, మర్రి మహేందర్, గంగదేవి రమేష్‌బాబు, నారి బాలరాజు, కవిత, నర్సింహా తదితరులున్నారు.



# సత్‌ప్రవర్తనతో ఉంటే పేద ఖైదీలకు బెయిల్ ఇప్పించేందుకు కృషి

## - మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 1 ప్రభాతవార్త*

వివిధ కేసులలో ముద్దాయిలుగా ఉండి జైలు శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు సత్‌ప్రవర్తనతో ఉంటే అలాంటి ఖైదీలు ఉంటే మానవతా ధృక్పథంతో బెయిల్ ఇప్పించి కుటుంబ సభ్యులతో కలిసి ఉండేలా కృషి చేస్తానని భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం నూతన సం వత్సరం సందర్భంగా జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్‌తో కలిసి హుజూర్‌నగర్ సబ్‌జైలును సందర్శించి అందులోని ఖైదీలతో కలిసి మాట్లాడి వారి సమస్యలు తెలుసుకొ ని అనంతరం వారితో కలిసి అల్పాహారం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షణికావేశంతో తప్పులు చేసి జైలు శిక్షతో కుటుంబాలకు దూరంగా ఉన్న ఖైదీలు మంచి మార్పు తెచ్చుకొని కొత్త జీవితాన్ని ప్రారంభించేందుకు అడుగులు వేయాలని ఈ సందర్భంలో ఎవరికైనా ఏమైనా ఇబ్బంది ఉంటే వారికి అన్ని విధాలా సహకారం అందిస్తానని ఆయన అన్నారు. ఖైదీలకు నాణ్యమైన భోజనం మెను ప్రకారం అందించాలని సిబ్బందికి సూచించారు. జైలులో ఏమైనా సమస్య లున్నాయా అని ఖైదీలను అడగగా వారు లేదని





సమాధానం ఇచ్చారు. కార్య క్రమంలో భాగంగా ఆయన ఖైదీలకు వంట వండే వంటశాలను పరిశీలించి అందులో బియ్యం , పప్పు, నూనె వంటి వస్తువుల నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో మంత్రివెంట ఆర్డీవో వి.శ్రీనివాసులు,అదనపు ఎస్పీ నాగేశ్వరరావు,డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి,జైలు సూపరిండెంట్ మంగ్తానాయక్,జైలు వార్డన్ సీతయ్య,సబ్ జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ చైర్మన్.

*మోత్కూర్ జనవరి 1 ప్రభాతవార్త*

మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు బుధవారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రభుత్వ చీఫ్ విప్ బీర్ల



ఐలయ్యను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు నూతన సంవత్సరంలో రైతులు ప్రజల సుఖ సంతోషాలతో ఉండాలని వారి యొక్క యోగ యోగక్షేమం తెలుసుకొని ప్రభుత్వానికి ప్రజలకు మధ్య పని చేయాలని ప్రముఖులు సూచించినట్లు మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు తెలిపారు

# రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి రావాలని వేద పండితులతో పూజలు.

*మోత్కూర్ జనవరి 1 ప్రభాతవార్త*

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి



రావాలని కాంక్షిస్తూ జిల్లా కాంగ్రెస్ నాయకులు పైళ్ల సోమిరెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వి పూర్ణచంద్రరాజు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ బుధవారం హైదరాబాదులో ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ వేద పండితులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పైల నర్సి రెడ్డి మోత్కూరు మండలం నాయకులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

*అడ్డగూడూరు. జనవరి 01 ప్రభాత వార్త:*

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలును అడ్డగూడూరు సింగిల్ విండో



చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పూజారి నర్సయ్య బుధవారం బోడుప్పల్ లోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీస్వయంభు శివలింగమును దర్శించుకున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

*మేళ్లచెరువు జనవరి 1 ప్రభాతవార్త*

స్థానిక ఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో వేంచేసియున్న దక్షిణకాశీగా విరాజిల్లుతున్న శ్రీస్వయంభు శివలింగమును బుధవారం భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దర్శించుకున్నారు. ఆలయంలో ఆలయ మర్యాదలతో ఘనమైన రీతిలో మంత్రికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. తదుపరి రుద్రాభిషేకములు, పంచామృత అభిషేకములు, వివిధ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి ఉత్తమ్‌ను వేదమూర్తులైన బ్రాహ్మణోత్తములు ఆలయ మర్యాదలతో వేదపఠనం నిర్వహించి ఆశీర్వదించి సత్కరించారు. తదుపరి ఆలయ ప్రాంగణంలో జరిగిన మహా శివరాత్రి తిరునాళ్ల జాతర బ్రహ్మోత్సవముల ఏర్పాట్ల సమావేశంలో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ 5 రోజుల మహా శివరాత్రి బ్రహ్మోత్సవ కార్యక్రమాల్లో పాల్గొని లక్షలాది మంది భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. మహా శివరాత్రి బ్రహ్మోత్సవములు తిరునాళ్ల జాతర ఏర్పాట్ల గురించి అన్ని వివరములు తెలుసుకున్నారు. బ్రహ్మోత్సవ కార్యక్రమాలకు, ఆలయ అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆర్డీవో శ్రీనివాసులు,తహసిల్దార్ జ్యోతి,సిఐ రజితారెడ్డి,ఎస్ఐ పరమేష్,కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి,కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ,శివవిష్ణువర్ధనశర్మ,శివధనుంజయశర్మ,యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, కాకునూరు భాస్కర్‌రెడ్డి,చాగంరెడ్డి గోవిందరెడ్డి,కొట్టె సైదేశ్వరరావు,ఓరుగంటి నర్సింహారావు, కమతం శ్రీనివాసరావు,కర్నాటి సత్యనారాయణరెడ్డి,సుంకర చందర్‌రావు,పసుపులేటి శంభయ్య,పందిరి నాగిరెడ్డి,ఉన్నూరు వెంకటేశ్వరరావు,కూన్‌రెడ్డి కొండాడ్డే,లంకె ల నర్సింహారెడ్డితోపాటు ధర్మకర్తలు,ఆలయ అభివృద్ధి కమిటీల సభ్యులు,మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు,గ్రామపెద్దలు,పలుశాఖల ఉద్యోగులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# యువకుడు ఆత్మహత్య

*రామన్నపేట, జనవరి ప్రభాతవార్త :*

ఉరేసుకుని ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై రామన్నపేట పోలీసులు బుధవారం నాడు కేసు నమోదు చేశారు. మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన కొండగడప శివరాం (21) దుబ్బాక గ్రామంలోని బత్తుల రమేష్ కోళ్ల ఫారంలో గత 2సంవత్సరాలుగా పని చేస్తున్నాడు. మంగళవారం డిసెంబర్ 31 రాత్రి కోళ్ల ఫారంలో ఫారం యాజమాని బత్తుల రమేష్, ఆయన తండ్రి బత్తుల భిక్షమయ్య, బండారి రాములుతో కలిసి రాత్రి దాదాపు 11.00 గంటలవరకు మద్యం సేవించారు. బండారి రాములును ఇంటిదెగ్గర దిగబెట్టడానికి బత్తుల రమేష్ బైక్ పై వెళ్లి తిరిగి కోళ్లఫారంలో తండ్రి భిక్షమయ్య, కొండగడప శివరాంతో కలిసి నిద్రించారు. తెల్లవారుజామున 4గంటలకు కోళ్లకు నీళ్లు పెట్టడానికి కొండగడప శివరాంను చూడగా కదపడలేదు. ఫోన్ చేసిన ఫోన్ తీయకవడంతో అటుఇటు వెతుకుతుండగా ఫారంలోని షెడ్డుకు నైలాన్ తాడుతో ఉరి వేసుకొని చనిపోయి ఉండటంతో పోలీసులకు పిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి.మల్లయ్య తెలిపారు. ఇదిలా ఉండగా శివరాం మృతికి కుటుంబ సభ్యులు, బంధువులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ భువనగిరి చిట్యాల రహదారిపై ధర్నా నిర్వహించారు. స్థానిక ఎస్సై మల్లయ్య ధర్నా వద్దకు చేరుకొని నచ్చచెప్పడంతో ధర్నా విరమింపజేశారు.



# క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ మంత్రి కేటీఆర్

*భువనగిరి రూరల్ జనవరి 01 ప్రభాతవార్త :*

భువనగిరి పట్టణ కేంద్రంలోని జలీల్ పూర ఖదీమ్ జామియా ఇస్లామియ అరేబియా ఉర్దూ, ఇంగ్లీష్ మీడియం పాఠశాల కు సంబందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను బుధవారం మాజీ మంత్రి కేటీఆర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి మైనారిటీ, ఇతర వర్గాల ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల అధ్యక్షులు ఇక్బాల్ చౌదరి, సెక్రటరీ ఎండి కాజాం అహ్మద్,యాదాద్రి భువనగిరి జిల్లా మైనారిటీ నాయకులు ఎండీ ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

*అడ్డగూడూరు. జనవరి 01 ప్రభాత వార్త:*

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలును అడ్డగూడూరు సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పూజారి నర్సయ్య బుధవారం బోడుప్పల్ లోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# విద్య ద్వారానే సమాజం లో ఉన్నత స్థాయి గుర్తింపు

### తెలంగాణలో అక్షరాస్యత 100 చేరేలా కృషి....

### అంతర్జాతీయ ప్రమాణాలతో ఉచిత విద్య...

### రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి

### నలమాద ఉత్తమ్ కుమార్ రెడి

*కోదాడ జనవరి 1, ప్రభాతవార్త*

విద్య ద్వారానే సమాజంలో ఉన్నత స్థాయి గుర్తింపు వస్తుందని, పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకి అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందించటం ప్రభుత్వం లక్ష్యం అని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణం లోని ముస్లిం మైనార్టీ బాలికల పాఠశాలను స్థానిక ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి, రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి లతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలలో వాస్తవ పరిస్థితులు తెలుసుకునేందుకు ఇక్కడికి రావటం జరిగిందని సమాజం లో విద్య ద్వారానే గుర్తింపు వస్తుంది కాబట్టి తమ ప్రభుత్వం విద్య పై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గం లో 200300 కోట్ల రూపాయలతో అంతర్జాతీయ స్థాయి లో యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నామని, స్కిల్ యూనివర్సిటీ తో పాటు స్పోర్ట్స్ యూనివర్సిటీ లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్ర అక్షరాస్యత 100 శాతానికి చేరేందుకు నిరంతర కృషి చేస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం లో సాంఘీక న్యాయం చేకూర్చేందుకు అన్ని వర్గాలకు లబ్ది చేకూర్చుతున్నామని తెలిపారు. రాష్టంలోని ఎస్ సి, ఎస్టీ,బిసి, మైనార్టీ లకి చెందిన 6 లక్షల మంది విద్యార్థుల సంక్షేమం కొరకు వారిలో విద్య ప్రమాణాలు, ఆహారంలో పోషకాలు పెంచేందుకు ప్రభుత్వం పై 600 కోట్ల భారం పడినప్పటికి 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. రేపటి దేశ భవిష్యత్ నేటి విద్యార్థుల పైనే ఆధారపడి ఉంటుంది కాబట్టి వారికి నాణ్యమైన విద్య అందించి తెలంగాణ విద్యార్థులకి ప్రపంచంలో గుర్తింపు తెచ్చేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ మందికి లబ్ది చేకూర్చేలా త్వరలో అందరికి సన్న బియ్యం అందించేందుకు కృషి చేస్తున్నామని, పాఠశాలలకి పౌర సరఫరాల శాఖ ద్వారా సప్లై చేసిన బియ్యం నాణ్యత బాగుందని తెలిపారు. మండల పరిధిలోని గుడిబండ కి చెందిన పదవ తరగతి విద్యార్థిని ఆయేష సిద్దిక మాట్లాడుతూ ఈ పాఠశాలలో తాను ఐదవ తరగతి లో చేరినానని అప్పుడు ఉన్న చదువు,ఆహారం లో నాణ్యత కంటే ఇప్పుడు చాలా బాగుందని, ఉపాధ్యాయులు తమ మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదివిస్తున్నారని తెలిపారు. అలాగె పదవ తరగతి కి చెందిన విద్యార్థిని మైతిన్ మాట్లాడుతూ డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచి నాణ్యమైన భోజనం అందించటంతో తమకు ఆరోగ్యం బాగుండి మంచిగా చదువుకుంటున్నాం అని మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచినందుకు మంత్రి కి ధన్యవాదములు తెలిపారు. రాత్రి పాఠశాల లోకి దోమలు రాకుండా మెస్ డోర్లు, ఐ ఐ టి, నీట్ లాంటి పరీక్షలకి సిద్ధం అయ్యేందుకు పుస్తకాలు, మినరల్ వాటర్ కొరకు ఆర్వో ప్లాంట్, డిజిటల్ క్లాస్ లకి ప్రొజెక్టర్ కావాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు మంత్రి దృష్టి తీసుకొని రాగా మెస్ డోర్లకి 2 లక్షలు, ఆర్వో ప్లాంట్ కి 2 లక్షలు, ఐ ఐ టి నీట్ పరీక్షలకి బుక్స్,ప్రొజెక్టర్ మంజూరు చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి లు మాట్లాడుతూ అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఈ పాఠశాలలో విద్యార్థులు ఐదవ తరగతి నుండి ఇంటర్ వరకు అందరు ఇంగ్లిష్ లో మాట్లాడటం చాలా సంతోషం అని అలాగే టీచర్స్ కూడా రాత్రి 9 వరకు ఉండి ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యార్థులపై శ్రద్ధ తీసుకోవటం చాలా అభినందనీయం అని ఇంటర్, పదవ తరగతి లలో నూరు ఉత్తీర్ణత సాధించాలని అన్నారు.ఈ పాఠశాలని ఇంటర్ నుండి డిగ్రీ వరకు అప్ గ్రేడ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, టిపిసిసి ప్రతినిధి చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, ఆర్ డి ఓ సూర్యనారాయణ, జిల్లా మైనార్టీ అధికారి జగదీశ్వర్ రెడ్డి,తహసీల్దార్ వాజీద్, ఎం ఈ ఓ సలీం షరీఫ్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, ప్రిన్సిపల్ మాధురి శర్మ, ఆర్ ఐ రాజేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి నెయ్యాభిషేకం

*భువనగిరి రూరల్ జనవరి 1 ప్రభాతవార్త :*

పట్టణ పరిధిలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని శ్రీ ధర్మశాస్త్ర హరిహర పుత్ర అయ్యప్ప స్వామి వారికి అఖండనేయాభిషేకము, మహా పడిపూజ కార్యక్రమాలను అత్యంత నేత్రపర్వంగా శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు నరేంద్ర శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అఖండ నేయాభిషేక కార్యక్రమానికి దాతలు శెట్టి గారి శ్రీకాంత్, సంధ్య దంపతులు, పడిపూజ కార్యక్రమానికి జైని మధుసూదన్ పద్మ, కందుల పోశయ్య తిరుమల, రామారావు కౌముది , సకిలం రాజేంద్రప్రసాద్ సంధ్యారాణి, ఎల్లా దిలీప్ రెడ్డి దీపిక, రామిడి జంగారెడ్డి మాధవి, రామిడి కూచిరెడ్డి పల్లవి, కనుకల హనుమంత్ రెడ్డి లహరి దంపతులు పడిపూజ దాతలుగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ గురుస్వాములు దిండి సత్యం, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి శ్యాంసుందర్ ఘటాని, ఆర్గనైజింగ్ కార్యదర్శి చీకటిమల రాములు గురుస్వామి, ఉపాధ్యక్షులు ఎంపల్ల బుచ్చిరెడ్డి, చింత రవీందర్, జెయింట్ కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, అయ్యప్ప సేవర్థి కొడిత్యాల నాగరాజు, కార్యవర్గ సభ్యులు పోల శ్రీనివాస్, బచ్చు నరేందర్, మందడి జితేందర్ రెడ్డి, పోకల సోమన్న, జీడిగం లక్ష్మయ్య, సుగ్గల చంద్రశేఖర్, ప్రభాకర్ చారి తదితరులు పాల్గొన్నారు.





## ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి

### -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్

*మిర్యాలగూడ, జనవరి 1 ప్రభాతవార్త*

మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు అధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాల్లోప్రతి ఒక్కరూ పాల్గొనాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. బుధవారంఅంగ్ల నూతన సంవత్సరాదిని పురస్కరించుకొని పట్టణంలోని రెడ్డికాలనీలో గల స్థానిక కౌన్సిలర్,అశ్రమ నిర్వాహకులు దేశిడి శేఖర్‌రెడ్డి అధ్వర్యంలో నిర్వహిస్తున్న పులిమేడు అశ్రమంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేశిడి శేఖర్‌రెడ్డి అధ్వర్యంలో ప్రచురించిన 2025 నూతన సంవత్సరక్యాలెండర్‌ను అవిష్కరించారు. వార్డు ప్రజల క్షేమాన్ని కోరుతూ తిరుపతి లడ్డు ప్రసాదం, క్యాలెండర్‌లను వార్డులోని ప్రతి ఇంటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అశ్రమస్వాములు మిర్యాలగూడ నియోజకవర్గప్రజల సుఖ సంతోషాలను అకాంక్షిస్తూ అయ్యప్పస్వామి పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. అయ్యప్ప దీక్షలోరాత్రికి బయలుదేరినప్పుడు వివిధ పుణ్యక్షేత్రాలలో చీరల పంపిణీ, అన్నదాన కార్యక్రమం నిర్వహించడంతో పాటు పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం వారి ప్రత్యేకత అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకలవేణు గోపాల్‌రెడ్డి, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి, డిసిసి కార్యదర్శి చిలుకూరు బాలు, గొట్టిముక్కల లక్ష్మణ్,యాదిరెడ్డి, దప్పు శ్రీనివాస్, వుప్పాల శ్రీనివాస్‌రావు, రంగారావు, కిషోర్‌రెడ్డి, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, రామారావు,అంజనేయులు, శ్యామ్‌సుందర్‌రెడ్డి పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ

### విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ

*భువనగిరి రూరల్ జనవరి 01 ప్రభాతవార్త :*

గత కొన్ని సంవత్సరాలుగా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ, గైర్హాజరవుతున్న 16 మంది ఉపాధ్యాయులను తొలగిస్తూ జిల్లా విద్యాధికారి సత్యనారాయణ మంగళవారం ఉత్తర్వులు జరిచేశారు. జిల్లాలోని వివిధ పాఠశాలలలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ గీతా రాణి, ఎస్జీటీ ఉపాధ్యాయులు విజయలక్ష్మి, శ్రీనివాస్ రెడ్డి, ఉమారాణి, ప్రభాకర్ రెడ్డి, అబ్దుల్ హమీద్, స్వప్న, మాధవి, నవీన్ కుమార్, ఎం.ఉమాదేవి, క్రాంతి కిరణ్, జే.ఉమాదేవి, నర్సింగరావు, శైలజ, భాగ్యలక్ష్మి, కిరణ్ కుమారి లు గత కొన్ని సంవత్సరాలుగా అనేకమార్లు గైర్హాయర్ అయ్యారని, వీరందరికీ గతంలో ఐదు దఫాలుగా నోటీసులు అందినప్పటికీ నిర్లక్ష్యం వహిస్తూ సమాధానం ఇవ్వకపోవడంతో గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం సర్వీస్ నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా విద్యా శాఖ అధికారి సత్యనారాయణ తెలిపారు.



విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
సూర్యాపేట జిల్లా : సూర్యాపేట, సూర్యాపేట టౌన్, సూర్యాపేట రూరల్, అనంతగిరి, పెన్‌పహాడ్, అర్వపల్లి, ఆత్మకూర్(ఎస్)
వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364